ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
మంగళవారం 11, మార్చి 2025 16 పేజీలు



## పంటలు కాపాడేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలి

**రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, తుమ్మల**

2వ పేజీలో...

# ఏదులాపురం కొత్త మున్సిపాలిటీకి.. కోటి కష్టాలు





**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** ఏదులాపురాన్ని మున్సిపాలిటీగా ప్రకటిస్తున్నారు... ఖమ్మం కార్పొరేషన్‌కు దీటుగా వీలిన పంచాయితీలను అభివృద్ధి చేస్తాం... అభివృద్ధి అంటే ఏలా ఉంటుందో చేసి చూపిస్తాం... కోట్లాది నిధులు వెచ్చించి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం అంటూ ఖమ్మం సమీపంలోని పన్నెండు గ్రామ పంచాయితీలు కలిపి ఏదులాపురం మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు.పేరుకు మాత్రమే మున్సిపాలిటీగా మారింది తప్ప వీలిన గ్రామ పంచాయితీల్లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడ వేసిన చందంగా నేడు తయారైంది.హామీలు ఇచ్చిన నేతలు ఉన్నతాధికారుల మాటలు నీతిమీద రాతలు అయ్యాయి. నేడు ఈ గ్రామ పంచాయితీల్లో కనీసం ఫిర్యాదులు చేసిన పట్టించుకునే నాధుడే కరువయ్యారు.

ఖమ్మం చుట్టు పక్కల ఖమ్మానికి అనుకొని ఉన్న ఏదులాపురం గ్రామ పంచాయితీతో పాటు పెద్దతండ, గొల్లగూడెం, గుర్రాలపాడు, వెంకటగిరి, గుదిమళ్ల, తెల్దారుపల్లి, మద్దులపల్లి, ముత్తగూడెంతో పాటు,బారుగూడెం, రెడ్డిపల్లి, పోలేపల్లి పంచాయితీ పరిధిలోని రాజీవ్‌గృహకల్పను కలిపి మొత్తం 12 గ్రామ పంచాయితీలను ఏదులాపురం మున్సి పాలిటీగా ఈ ఏడాది జనవరిలో ప్రకటించారు. ఈ పన్నెండు గ్రామ పంచాయితీ పరిధిలో 56,697 మంది జనాభా ఉండగా 44073 మంది ఓటర్లు ఉన్నారు. ఖమ్మానికి కూతవేటు దూరంలో ఉన్నప్పటికి మరింత అభివృద్ధి జరగాలనే ఆలోచనతో ఆయా

**మున్సిపాలిటీలు ప్రకటించారు గాలికి వదిలేశారు**

**సిబ్బంది లేరు మురికి కూపాలుగా మారిన పంచాయితీలు**

**ఇదీ ఏదులాపురం మున్సిపాలిటీ నేటి దుస్థితి**

2వ పేజీలో...

## దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**గ్రీవెన్స్‌డేలో కలెక్టర్ జితేష్ వి పాటిల్**



6వ పేజీలో...

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ఖమ్మం, మార్చి 10, ప్రభాతవార్త

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలతో



9లో..



2వ పేజీలో...

## అభివృద్ధిని పరుగు తీయిస్తున్న ప్రభుత్వం

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాలను సమానంగా కాంగ్రెస్ ప్రభుత్వం రుకులు పెట్టిస్తోందని వైరా శాసనసభ్యులు  రామ్ దాస్ నాయక్ అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వైరాకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేయడంతో పాటు దానికి సంబంధించిన భవన నిర్మాణాలకు రూ .200కోట్లు మంజూరు చేసిన విషయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,డిప్యూటీ చీఫ్ మినిస్టర్ కు జిల్లా

**వైరాకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు రూ.200 కోట్లు మంజూరు**

**నేడు పుణ్యపురంలో 109 ఇందిరమ్మ ఇళ్లకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన**

**తాతా మధు అర్థం లేని విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరిక**

**పాత్రికేయుల సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

## కొత్త మున్సిపాలిటీకి కోటి కష్టాలు

(మొదటి పేజీ తరువాయి..)

గ్రామ పంచాయితీల ప్రజానీకం కూడా నేతల మాటలు నమ్మి మున్సిపాలిటీగా ఏర్పాటుకు మొదట ససేమిరా అన్న అటు తర్వాత అంగీకరించారు. కనీసం నేడు ఈ మున్సిపాలిటీకి మున్సిపల్ కమీషనర్ కూడా కరువయ్యారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అసిస్టెంట్‌కమీషనర్‌గా పనిచేస్తున్న అహ్మద్ సతిఉల్లాలు ఇంచార్జి కమీషనర్‌గా నియమించారు. ఆయన సెలవు పెట్టారు. దీంతో ఈ మున్సిపాలిటీకి దిక్కు ఎవరు లేనట్లు అయ్యింది. ఫలితంగా కనీసం సైడు కాల్వల్లో మురుగు నీరు, చెత్త చెదారం కూడా తీసే నాథుడు లేరు. రోడ్ల వెంబడి చెత్త చెదారం పేరకపోయి మురికి కూపాలుగా మారాయి. మున్సిపాలిటీగా ప్రకటించిన ప్రభుత్వం వార్డులు డివిజన్ చేయలేదు. ఫలితంగా ఆయా ప్రాంతాలకు అధికారులను నియమించలేదు. గ్రామ పంచాయితీల రికార్డులన్నింటిని మున్సిపాలిటీకి స్వాదీనం చేశారు. గతంలో వర్కర్లు, సిబ్బంది తప్ప అదనంగా నియమాకాలు జరగలేదు. గతంలో గ్రామ పంచాయితీలకు సర్పంచ్‌ల పరిపాలనలో ఉండటంతో ఆయా పాలక వర్గాల పర్యవేక్షణ ఉండేది. మున్సిపల్ కమీషనర్ సెలవుపై వెళ్లడంతో పర్యవేక్షణ లోపించి ప్రజానీకం సమస్యలతో తల్లడిల్లిపోతున్నారు. మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి సమస్యలపై ఫిర్యాదు చేద్దామంటే అక్కడ ఆలకించే నాథుడే లేరు. పంచాయితీల రికార్డులన్నీ మున్సిపాలిటీ అధికారులు స్వాదీనం చేసుకోవడంతో ఏ ప్రాంతంలో ఎంత జనాభా నివశిస్తున్నారు ఆయా ప్రాంతాల సమస్యలను రికార్డు పరంగా చూసే నాథుడు లేరు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ఖమ్మం కార్పొరేషన్‌తో పాటు వైరా, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లందు, మణుగూరు, మున్సిపాలిటీ ఉండగా కొత్తగా 8వ మున్సిపాలిటీగా ఏదులాపురం అవతరించింది. ఏదులాపురం మున్సిపాలిటీకి గతంలో ఉన్న ఏదులాపురం గ్రామ పంచాయితీ కార్యాలయానికే ఒక మున్సిపాలిటీగా ఫ్లెక్సీ కట్టి ఏర్పాటు చేశారు. వేలాది మంది జనాభా నివశిస్తున్న ఈ మున్సిపాలిటీకి ప్రాంతాల వారిగా అధికారులు నియమించకపోవడం కనీసం కార్యాలయం కూడా మున్సిపాలిటీ స్థాయిలో ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. గ్రామ పంచాయితీలు ఉన్న సమయంలోనే స్థానికంగా సమస్యలు పరిష్కారం అయ్యేవి అని మున్సిపాలిటీగా ఏర్పాటు చేసి తమను సమస్యల వలయంలో ఎత్తేశారని ఏదులాపురం ప్రాంత వాసులు గగ్గోలు పెడుతున్నారు. ప్రధానంగా మున్సిపాలిటీ పురిధిలోని పెద్దతండ, ఏదులాపురం, తదితర ప్రాంతాల్లో ఎక్కడ సమస్యలు అక్కడనే పేరుకుపోయాయి. ఇది ఇలా ఉండగా జలగంనగర్, రాజీవ్ గృహ కల్ప వాసులు తమ పరిస్థితి మున్సిపాలిటీ ఏర్పడితే బాగుపడుతుందని సమస్యలు చెప్పుకునేందుకు అధికారులు అందుబాటులో ఉంటారు అనుకున్న తనకు కన్నీళ్లే మిగిల్చారని వాపోతున్నారు.

**– పెండింగ్‌లో 7వేల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు –**

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గతంలో పంచాయితీలుగా ఉన్న సమయంలో 7వేల మంది ఎల్ఆర్ఎస్ కోసం (ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్)కు దరఖాస్తు చేసుకున్నారు.12 గ్రామ పంచాయితీల్లో ఏ పంచాయితీ పరిధిలో ఆ పంచాయితీలోనే ఎల్ఆర్ఎస్ చేసుకున్న వారి వివరాలు ఉండేవి. వాటన్నింటిని కలిపి వేయడం గందరగోళానికి దారితీస్తుంది. అంతే కాక అంతకు ముందు ఈ గ్రామ పంచాయితీ పోర్టల్‌లో ఉన్న పంచాయితీలను రద్దు చేసి మున్సిపల్ పోర్టల్‌లో చేర్చారు. కానీ మున్సిపాలిటీ పోర్టల్ పనిచేయడం లేదు. దీంతో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న స్థలాల యజమానులు వాటిని క్రీకరించడం కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్న అధికారులు సైతం ఏమి సమాధానం చెప్పలేకపోతున్నారు. అలాగే మున్సిపాలిటీగా మారడంతో మున్సిపాలిటీగా మార్చారే కాని అధికారికంగా మున్సిపల్ పోర్టల్‌లో చేర్చకపోవడంతో రిజిస్ట్రేషన్‌లు సైతం నిలిచిపోయాయి. దీంతో ఆ గ్రామ పంచాయితీలో రియల్ ఎస్టేట్ వ్యాపారం నిలిచిపోయింది. ప్లాట్లు కొనుగోలు చేసుకున్న యజమానులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లగా తమకు ఇంకా అదేశాలు రాలేదంటూ రిజిస్ట్రేషన్‌లు చేయకుండా తిరస్కరిస్తున్నారు. దీంతో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న యజమానులు తమ పరిస్థితి మున్సిపాలిటీగా మార్చి పెనంమీద రొట్టె పొయ్యిలోపడ్డట్లు అయ్యిందని వాపోతున్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ఈ సమస్యల సుడిగుండం నుంచి గట్టెక్కించాలని ఏదులాపురం మున్సిపల్ వాసులు వేడుకుంటున్నారు.



## అభివృద్ధిని పరుగు తీయిస్తున్న ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి..)

మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం రాత్రి ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు ప్రారంభం అయ్యాయని ఇక ఇల్లు లేని నిరుపేదల కళ్ళలో ఆనందం చూడబోతున్నామని అన్నారు. నేడు రాష్ట్ర రెవెన్యూ ,గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాలు శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వైరా మండలం పుణ్యపురం గ్రామంలో 109 ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని చెప్పారు. మంత్రి పొంగులేటి పర్యటన కార్యక్రమాలను ప్రజలు కాంగ్రెస్ శ్రేణులు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అమలు చేయని అనేక సంక్షేమ కార్యక్రమాలను రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు కల్పతరువుగా భావించే సీతారామ ప్రాజెక్టు నిర్మాణం పేరుతో గత కేసిఆర్ ప్రభుత్వం వందల కోట్లు ఖర్చు చేసినప్పటికీ ఉమ్మడి జిల్లా రైతులకు చొక్కా నీరు అందించలేదని అన్నారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనతి కాలంలోనే గోదావరి జలాలను వైరా రిజర్వాయర్ కు రాజీవ్ లింకు కెనాల్ ద్వారా తరలించడంతోపాటుగా నాగార్జునసాగర్ ఎడమ కాలవకు లింక్ చేసి సుమారు లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందించడం ఆయా ఆయకట్టు రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నింపిందని పేర్కొన్నారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని చూసి ఓర్వలేక బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు తాత మధుసూదన్ రావు స్థాయికి మించిన విమర్శలు చేస్తున్నారని ఆయన ఓర్వలేని తనాన్ని జిల్లా రైతాంగం అర్థం చేసుకుంటారని అన్నారు. డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క పై విమర్శలు చేసే ముందు మధుసూదన్ తన స్థాయిని గుర్తు ఎరగాలని ఆయన హితోపలికారు. అడ్డగోలు విమర్శలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. తమ ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ సరఫరా, ఇరవై ఒక్క వేల కోట్ల రూపాయల మేర రైతు రుణమాఫీ, నియోజకవర్గానికి 4500 ఇందిరమ్మ గృహాల మంజూరు, వేలకోట్ల రూపాయల ఖర్చుతో ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల నిర్మాణం, వీటితో పాటుగా కొత్తగా రేషన్ కార్డులు మంజూరు, రైతు భరోసా, రైతు కూలీల కోసం ఆత్మీయ భరోసా తో పాటుగా నేతన్నలను ఆదుకునేందుకు చేనేత కార్మికుల రుణాలు కూడా మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది అన్నారు . ఇంకా అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి పథకాలు ఏవి, అమలు చేయని కెసిఆర్ పార్టీ నాయకులు ఇప్పుడు అవాకులు చవాకులు పేలుతున్నారని ఆయన విమర్శించారు. పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, కాంగ్రెస్ నాయకులు కట్ల రంగారావు, మచ్చ బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## పంటలు కాపాడేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలి

**ప్రజలకు వాస్తవ పరిస్థితులపై సమాచారం అందించాలి**

**చుక్కనీరు వృధా కాకుండా సమర్థవంతంగా నీటి నిర్వహణ జరగాలి**

**రబీ సాగునీటి సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు ఉత్తమ్, తుమ్మల, సి.ఎస్**

**ఖమ్మం బ్యూరో మార్చి 10, ప్రభాతవార్త :** రబీ పంటను కాపాడేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు లు అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి రబీ సాగునీటి సరఫరాపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో కలిసి క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పంటలు ఎండి పోతున్నట్లు ఎక్కువగా చేసి చూపుతూ ప్రభుత్వానికి వ్యతిరేక వాతావరణం సృష్టించే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్లు, వ్యవసాయ అధికారుల నుంచి జిల్లా కలెక్టర్లు రిపోర్ట్ తీసుకుని విద్యుత్ శాఖ అధికారులతో కూడా సమన్వయం చేసుకుంటూ పంట నష్టం జరగకుండా, ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.రాష్ట్రంలో కొంత నీటి కొరత ఉన్న నేపథ్యంలో నీటి సరఫరా సమర్థవంతంగా చేసేందుకు నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 55 లక్షల ఎకరాలలో వరి పంట సాగు అవుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్లు వ్యవసాయ శాఖ, ఇరిగేషన్, విద్యుత్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పంట నష్టాన్ని తగ్గించాలని మంత్రి ఆదేశించారు. రాజకీయ దురుద్దేశంతో ప్రస్తుత ఉన్న పరిస్థితిని ఎక్కువ చేసి చూపించిన, రబీ యాక్షన్ ప్లాన్ లో లేని ప్రాంతాలలో పంటలు ఎండి పోతున్నట్లు వార్తలు వచ్చిన అధికారులు, కలెక్టర్ లు వెంటనే స్పందించి ప్రజలకు వాస్తవాలు తెలిసేలా క్లారిటీ ఇవ్వాలని మంత్రి కోరారు. వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ..18 లక్షల ఎకరాలు వివిధ ప్రాజెక్టు కాల్వల క్రింద, 37 లక్షలు బోర్ల క్రింద వరి పంట సాగు అవుతుందని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు వద్ద జనగాం, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల్లో కొంత మేర ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. రాబోయే 10 నుంచి 15 రోజులలో నీటి పారుదల శాఖ అధికారులతో అవసరమైన నీటి విడుదల కట్టుదిట్టంగా చేస్తూ పంటలను కాపాడే బాధ్యతను కలెక్టర్లు తీసుకోవాలని అన్నారు. ఆయకట్టు క్రింద కాలువల ద్వారా విడుదల చేసే నీటిలో ముందు టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీరు వచ్చేలా చూడాలని అన్నారు. పోలీసుల సహకారం తీసుకొని చివరి ఆయ కట్టుకు నీళ్లు చేరేలా చూడాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న సమయం చాలా కీలకమైందని, విద్యుత్ సరఫరా, పై ప్రాంతాల్లో నీరు వృధా కాకుండా చూడడం, అవసరమైన చోట పోలీసు బందోబస్తు తీసుకోవడం వంటి చర్యలు చేపట్టాలని మంత్రి తెలిపారు. భూగర్భ జలాలు తగ్గిపోవడం, బోర్లు ఎండిపోవడం వల్ల ఎక్కడైనా సాగు నీటి ఇబ్బందులు ఉన్నవాటిని పరిశీలించాలని అన్నారు. పంట కోతలు వచ్చే వరకు వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఫీల్డ్ లెవల్ లో ఉంటూ స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖ అధికారులకు, కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో మంచి వర్షాలు కురిసినా భూగర్భ జలాలు తగ్గిపోవడానికి వరి పంట అధికంగా వేయడమే కారణమని, ఒక ఎకరం వరి పండించే నీటితో నాలుగు, ఐదు ఎకరాలలో ఆయిల్ పామ్ పంట పండుతుందని, ప్రతి జిల్లాలో అనుకూలమైన నేలలుఉన్నాయని, వీటిలో ఆయిల్ పామ్ పంట సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. బోర్ వెల్, నీటి ప్రాజెక్టులు ఉన్న ప్రాంతాల్లో రాబోయే సంవత్సరం పంటల మార్పిడి విధానం తప్పనిసరిగా చేయాలని, ఆయిల్ పామ్, హార్టికల్చర్ పంటల వైపు రైతుల దృష్టి మార్చాలని మంత్రి తుమ్మల తెలిపారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ..

జనగాం జిల్లాలో పంటలు కాపాడేందుకు మోటార్ల మరమ్మత్తులు పూర్తి చేసామని, సిద్దిపేట జిల్లాలో పంటల సంరక్షణకు రంగనాయక సాగర్ రిజర్వాయర్లు ఒకటిన్నర టిఎంసీలు విడుదల చేశామని తెలిపారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తి స్థాయిలో వాడుతూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, వార్తాపత్రికల్లో వచ్చే తప్పుడు వార్తలకు స్పందించడంతో పాటు, జిల్లాలో రైతులకు సాగునీరు అందించేందుకు తీసుకుంటున్న చర్యలు, సాగు అవుతున్న పంట వివరాలు, నీటి సరఫరా చేసి కాపాడిన పంట వివరాలు కూడా పత్రికల్లో ప్రచురించేలా చూడాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ.. జిల్లాలో నీటి సరఫరా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా నీటి కోసం ఆందోళనలు చేయడం, పైప్ లైన్ ప్రాంతాలలో షెటర్లు ఓపెన్ చేయడం వంటి పరిస్థితి ఉంటే వెంటనే పోలీసు శాఖను అప్రమత్తం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ లు వాసంతి, వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 10, ప్రభాత వార్త**

హుజూర్ నగర్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో సోమవారం సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమంలో భాగంగా బీసీ సంక్షేమ సంఘం నాయ కులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు మాట్లాడుతూ స్త్రీల విద్యాభి వృద్ధికి, హక్కుల కోసం కృషి చేసిన ఆదర్శ భారతీయ సంఘ సంస్కర్త, తొలి మహిళ ఉపాధ్యాయిని సావిత్రి భాయి పూలే అన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడం జరిగిందని ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ గౌరవ సలహాదారు కొలపాటి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి. కర్నే కృష్ణ మామిడి సోమ య్య. బాలు తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గం పహాడ్ గ్రామ శివారులో విశ్వేశ్వర్యయ అట్టల ఫ్యాక్టరీ ముందు కిన్నెరసాని వాగు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నటువంటి ట్రాక్టర్ను బూర్గం పహాడ్ ఎస్ఐ ఈ రాజేష్ పట్టుకున్నారు. పట్టుబడిన ట్రాక్టర్ డ్రైవర్ ,ఓనర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

## సావిత్రి బాయి పూలే సేవలు మరువలేనివి

**- బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి జిల్లా ఇంచార్జ్ తడికల శివ కుమార్**

**- బహుజన్ సమాజ్ పార్టీలో పలువురు చేరకలు**

చర్ల ప్రభాతవార్త:



చర్ల మండల కేంద్రంలోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో భారత దేశ మొదటి ఉపాద్యాయురాలు ,క్రాంతి జ్యోతి, మాతా సావిత్రి బాయి పూలే 128 వ వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీ మండల అధ్యక్షులు కొండా కౌశిక్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన బహుజన సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్ సావిత్రి బాయి పూలే ను స్మరించుకుంటు ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వేల సంవత్సరాలుగా విధ్యకు దూరమై అజ్ఞానం తో బానిసలు గా బ్రతుకు తున్న మహిళలు, ఎస్సీ, ఎస్టి, బిసి ప్రజలను విధ్య అందించడం ద్వారా బాగుచేయవచ్చు నని భావించి తన భర్తగారైన మహాత్మా జ్యోతి రావు పూలే ద్వారా తాను విధ్యనభ్యసించి... ఆయన ప్రారంభించిన సత్యసోదక్ సమాజ్ సంస్థ ద్వారా గ్రామాలలోకి వెళ్లి విధ్యలేని వారికి విధ్యనేర్పిన మాహా సాద్వి అని కొనియాడారు. వితంతు వివాహాలు, అనాధ ఆశ్రమాలు, పాఠశాలలు, హాస్టల్స్ ఎన్నో నిర్వహించి మహారాష్ట్ర లో ప్రభలిన ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవలందిస్తూ అదే వ్యాది సోకి 1897 మార్చి 10 వ తారీఖున మరణించారని, ఆఖరిస్వాశ వరకు బహుజన ప్రజల బానిసత్వ విముక్తి కై అవిరళ కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆవిడ ఆశయ సాధన కై బహుజన ప్రజలు విధ్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో రాణించడం ద్వారా ఘన నివాళ్లు అందించాల్సిన అవసరం ఉంది అని అన్నారు.

**- బహుజన్ సమాజ్ పార్టీలో చేరకలు**

ఈ కార్యక్రమ అనంతరం బహుజన్ సమాజ్ పార్టీ లో వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు గండూరి శ్రీను, అమరవాదియశోదరెడ్డి, బోడ ప్రశాంత్ లకు ఆయన పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వాన్నిచడం జరిగిందని అన్నారు. పార్టీని పార్టీ నాయకత్వాన్ని నమ్మి పార్టీలోకి జాయిన్ వారి కుటుంబాలకు బహుజన్ సమాజ్ పార్టీ నాయకత్వం నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు. బహుజనులంతా ఏకమై బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని అందుకొరకై బీఎస్పీ పార్టీతో బహుజనలంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు కొండా చరణ్, భద్రాచలం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, భద్రాచలం నియోజకవర్గం కార్యదర్శి చల్లగుండ్ల సతీష్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## కెరీర్ గైడెన్స్‌తో విద్యార్థుల భవిష్యత్తు పురోగతి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :

గిరిజన విద్యార్థినీ విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగు పడటానికి మరియు వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారు జీవితంలో అనుకున్నది సాధించి స్థిరపడటానికి అందరి సహకారంతో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం రూపొందించి నిర్వహించడం జరిగిందని తప్పనిసరిగా సత్ఫలితాలు ఇస్తుందని ఆశించానని ప్రతి పాఠశాలల్లో కెరీర్ గైడెన్స్ అవగాహన సదస్సులో విద్యార్థినీ విద్యార్థుల మాట్లాడిన తీరు పద్ధతి వారి జీవితంలో ఏం కావాలని కోరుకుంటున్నారో వారిలోని ఆంతర్యాన్ని గ్రహించడం వలన వారిలో కొంతైనా మార్పు వస్తుందని ఆశిస్తున్నానని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో యూనిట్ అధికారులతో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం పాఠశాలల్లో వివిధ శాఖల అధికారుల మనోభావాలు పిల్లలకు అర్థమయ్యే విధంగా చెప్పిన విధానం, నిర్వహించిన పద్ధతి విద్యార్థినీ విద్యార్థులలో వచ్చిన మార్పు కొంతలో కొంతైనా అర్థం చేసుకుంటారని ఆశించి ఈ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం వలన విద్యార్థిని విద్యార్థులు తప్పనిసరిగా అవగతం చేసుకొని వారు అనుకున్నది సాధించడానికి తప్పనిసరిగా ఒక గోల్ అనేది పెట్టుకుంటారని అన్నారు.

## 22 వ వార్షిక విమోచన ఉజ్జీవ సభలు

భద్రాచలం అర్బన్,ప్రభాతవార్త :



పట్టణం లోని ఏఎస్ఆర్ కాలనీ లోని విమోచన ప్రేయర్ మినిస్ట్రీస్ ప్రార్ధనా మందిరం లో 22 వ వార్షిక ఉజ్జీవ మహాసభలు నిర్వహించనున్నట్లు రెవ .డా ప్రకాశరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు .మార్చి 14 , 15 , 16 తేదీలలో ఉదయం పదిగంటలకు సాయంత్రం 6 గంటలకు జరుగుతాయని ఈ సభలకు వాక్య సందేశకులుగా రాజమండ్రి వే టూ హెవెన్ మినిస్ట్రీస్ డా . సీహెచ్ సంతోష్ రెడ్డి హాజరవుతారని తెలిపారు.

## వాస్తవాలు మాట్లాడితే అంత ఉలిక్కిపాటెందుకు...?

**-విమర్శించే ముందు స్థాయిని బట్టి విమర్శించడం నేర్చుకోవాలి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఆదివారం భద్రాచలంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కపై ఎమ్మెల్సీ తాతామధు అనుచిత వ్యాఖ్యలు చేశాడని పత్రికా ముఖంగా ఖండించిన కాంగ్రెస్ యువజన నాయకులు స్థాయి ని బట్టి మాట్లాడాలని బిఆర్ఎస్ యువజన అధ్యక్షులు మురాల డానియల్ ప్రదీప్ హితవు పలికారు. వాస్తవాలు తెలుసుకోకుండా వ్యాఖ్యలు చేయడం తెలియకుండా మాట్లాడటం తాత మధు నైజం కాదని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కాంట్రాక్టర్లు సచివాలయం ముందు వారి బిల్లుల కోసం ఆందోళన చేసిన విషయం వాస్తవం కాదా... కాంగ్రెస్ పాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండి ప్రజలకు సంక్షేమ పథకాలు అందక 420 హామీలు అమలు చేయక ఇబ్బందులు పడుతూ అభివృద్ధిని పదేళ్ల వెనక్కినెట్టి పాత తెలంగాణ పరిస్థితిని తీసుకువచ్చింది నేటి కాంగ్రెస్ పాలన కాదా అని ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఉన్నపుడు ప్రజల సమస్యలు పరిష్కరించాలి .. కానీ ప్రతిపక్ష నాయకుల పై అవాకులు చావాకులు పేలటం సరైంది కాదని హితవు బోధించారు.

## దయాకర్ ఎమ్మెల్సీ నియామకం పట్ల శ్రీకాంత్ హర్షం

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర మాలమహానాడు వ్యవస్థాపకులు, సామాజిక ఉద్యమనేత, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన, పార్టీ గెలుపు కోసం తన తుంగతుర్తి నియోజకవర్గ అసెంబ్లీ సీట్లు కూడా త్యాగం చేసిన, డాక్టర్ అద్దంకి దయాకర్ పేరును కాంగ్రెస్ పార్టీ అదీష్టానం యంయల్‌సిగా పేరు ఖరారు చేయడం పట్ల దుమ్ముగూడెం మండల ఎస్సి సెల్ నాయకులు మోతుకూరి శ్రీకాంత్ హర్షం వ్యక్తం చేశారు.

## ఈ నెల 30 నుంచి పర్ణశాల రామయ్య బ్రహ్మోత్సవాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



భద్రాచల దివ్య క్షేత్రమునకు అనుబంధ ఆలయమైన పర్ణశాల దేవస్థానం నందు ఈనెల 30వ తారీకు నుండి ఏప్రిల్ 12 వరకు శ్రీరామనవమి బ్రహ్మోత్సవములు జరగనున్నాయి. ఇందులో భాగంగా ఈనెల 14వ తారీకు ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా శ్రీరామనవమి కళ్యాణ అక్షితలను శాస్త్రోక్తముగా వైదిక కార్యక్రమాల ముగించి పసుపు కొట్టుట కళ్యాణ అక్షింతలు కలుపుట వంటి కార్యక్రమంలు 14న ఉదయం 10 గంటల నుండి ప్రారంభించబడనున్నాయి. ఆనాటి నుండి శ్రీరామనవమి సంబంధించి అన్ని పనులను మరియు ఏర్పాట్లను ప్రారంభం కానున్నాయి. అలాగే ఏప్రిల్ 5న ఎదుర్కోలు మహోత్సవం, ఏప్రిల్ 6న శ్రీరామనవమి తిరు కళ్యాణ మహోత్సవం, ఏప్రిల్ 7న సాయంత్రం రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించుటకు దేవస్థాన, అధికార యంత్రాంగం ప్రణాళిక రూపొందించాయి. ఇప్పటికే ప్రధాన ఆలయ గోపురమునకు పంచరంగులు వేసే పనులు ప్రారంభం అయ్యాయి. అలాగే ఆలయం ముందు గల అర్చిగేటు, క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ప్రధాన అర్చిగేట్లకు కూడా పంచరంగులు రాబోయే 5 రోజులలో పూర్తి కానున్నాయి.




## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా అప్ గ్రేడ్ చేయాలి

**-మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన భద్రాచలంలో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు కోరారు. సోమవారం మీడియం బాబురావు నేతృత్వంలో సిపిఐ(ఎం) బృందం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సదుపాయంపై ఆరా తీశారు అనంతరం ఆసుపత్రి సమస్యలపై ఏరియా ఆసుపత్రి సూపరెండెంట్ ముదిగొండ రామకృష్ణాతో మాట్లాడి ఆస్పత్రిలో కావలసిన ఎక్యుమెంట్స్ సిబ్బంది కొరత తదితరు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ మీడియం బాబురావు మాట్లాడుతూ భద్రాచలం ఆసుపత్రి నాలుగు రాష్ట్రాల అంతర్రాష్ట్ర ఆసుపత్రిగా ఉన్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్గడ్ ,తెలంగాణ, రాష్ట్ర నలుమూలల నుండి ముఖ్యంగా గిరిజన ప్రాంతమైనందున ఎక్కువ మంది గిరిజనులు పేదలు బలహీన వర్గాలకు సంబంధించిన వారు ఈ ఆసుపత్రికి వచ్చి వైద్య సేవలు పొందుతున్నారని అన్నారు. గతంలో ఈ హాస్పటల్ కేవలం 30 పడకలతో నిర్మించి ఉండగా ఆనాడు ఎమ్మెల్యేగా పనిచేసినటువంటి కుంజా బుజ్జి దానిని వంద పడకల ఆసుపత్రిగా రూపొందించారని ఆ తరువాత తాను ఎంపీగా పనిచేసిన కాలంలో తన నిధులతో ఐసీయూ బ్లాక్ నీ ఏర్పాటు చేయటం జరిగినదని 20 14 తర్వాత ఎమ్మెల్యేగా గెలుపొందినటువంటి సున్నం రాజయ్య పట్టుబట్టి 200 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయించడం జరిగినదని గుర్తు చేశారు. భద్రాచలం ఏరియా హాస్పిటల్ అంటే రాష్ట్రంలోనే పేరు ప్రతిష్టలు గలదని అనేక అవార్డులు రివార్డులు తెచ్చుకుని మంచి పేరు ప్రతిష్టలు పొందిన ఈ హాస్పటల్లో నేడు ఉన్న పరిస్థితులు చూస్తే దయనీయంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆసుపత్రిలో ఉండవలసిన డాక్టర్లు 37 మందికి గాను కేవలం ఆరుగురు మాత్రమే ఉన్నారని సివిల్ సర్జన్లు అలాగే సర్జన్స్ 9 మంది గాను ముగ్గురే ఉన్నారని అలాగే ఇతర సిబ్బంది కూడా పూర్తిస్థాయిలో లేదని స్టాప్ నర్సులతోపాటు భాగాల్లో పనిచేసే స్టాప్ లేకపోవటం వల్ల అనేకమైనటువంటి పరికరాలు నిరుపయోగంగా పడి ఉన్నాయని అన్నారు. ఈ హాస్పిటల్ కి ప్రతిరోజు 500 మంది తగ్గకుండా ఓపి రోగులు వస్తుంటారని అలాగే నెలకు 1500 నుంచి 1600 మంది ఇన్ పేషెంట్లుగా ఉంటున్నారని పదిమంది ఐసీయూలో ఉండే అవకాశం ,ఎన్ఆర్సి సెంటర్, ఇతర ఎక్రే ల్యాబ్లు, అనేకమైనటువంటి సదుపాయాలు ఉన్నప్పటికీ తగిన శానిటరీ సిబ్బంది గాని పేషెంట్ కేర్ సిబ్బంది గానీ ఇతర విభాగాల్లో పనిచేసే స్పెషలిస్టు డాక్టర్ గాని లేకపోవడం వలన కేవలం ఓపి కి మాత్రమే పరిమితం అవుతున్నదని తెలిపారు. సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడం వల్ల అనేకమంది ఇతర ప్రాంతాల ఆసుపత్రికి ,ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్ళటం జరుగుతున్నదని కావున ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ఎంపీ బలరాం నాయక్ ఈ ఆసుపత్రి పై దృష్టి పెట్టి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. హాస్పిటల్ లో ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మరియు తెలంగాణ వైద్య విధాన పరిషత్ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ దృష్టికి లేఖలు రాసి అనంతరం వారిని స్వయంగా కలిసి ఈ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని మీడియం బాబురావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సా రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు, వైవి రామారావు, పి సంతోష్ ,పట్టణ కమిటీ సభ్యులు, ధనకొండ రాఘవయ్య భూ పేందర్, మరియు రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## - గ్రీవెన్స్‌డేలో కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం, మార్చి 10 – ప్రభాతవార్త:

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల గ్రామానికి చెందిన వనపర్తి వీరభద్రం వ్యవసాయం సరిగా కలిసి రావట్లేదని కుటుంబం గడవడం చాలా కష్టంగా ఉన్నదని నాకు 68 సంవత్సరాలు వచ్చాయని వృద్ధాప్య పెన్షన్ ఇప్పించగలరని చేసిన దరఖాస్తును అందించారు. పాల్వంచ శ్రీనగర్ కాలనీ ఐదో వార్డుకు చెందిన ప్రజలు శ్రీనగర్ కాలనీలో ఇంతకుముందు రెండువైపులా సిమెంట్ రోడ్డు వేశారని ఈ రోడ్డుల మధ్య కలవర్టర్ నిర్మించలేదని దీనివలన శ్రీనగర్ కాలనీ విద్యార్థులు స్కూలుకు, కొత్తగూడెం వెళ్లే వాళ్ళు చాలా ఇబ్బందులు పడుతున్నారని మున్సిపాలిటీ ఏఈ గారు వచ్చి కొలతలు వేసుకొని వెళ్లినారని ఇంతవరకు పని మొదలు పెట్టలేదని రెండు సిమెంట్ రోడ్ల మధ్య కల్వర్టరు నిర్మించాల్సిందిగా కోరారు. అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టి పంపు గ్రామంలో నివాసము ఉంటున్న రైతులు సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్



ప్రాజెక్టు కింద భూములు పైన తమకు నష్టపరిహారం కింద ప్రభుత్వం ఇచ్చినటువంటి సొమ్మును గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు, బ్యాంక్ సిబ్బంది కలిసి షరాసులైన తమను మాయమాటలు చెప్పి పోడు భూములకు పట్టాలిపిస్తాం, కోడి భూముల్లో బోరు వేయిస్తాం వాటికోసం మీరు బ్యాంకుల్లో సంతకాలు చేయాలని నమ్మబలికి, బ్యాంకు వద్దకు తీసుకువెళ్లి, తమకు ప్రభుత్వం ద్వారా వచ్చిన నష్టపరిహారం డబ్బును వారి యొక్క వ్యక్తిగత ఖాతాలకు పదలాయింపు చేసుకున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమ సొమ్మును తమకు ఇప్పించవలసిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా ఎస్పీకి ఎండార్స్ చేయడం జరిగింది. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అనాథ శరణాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జడ్జి

కొత్తగూడెం లీగల్, మార్చి 10 – ప్రభాతవార్త:

చమన్ బస్తి కొత్తగూడెంలో ఉన్న శ్రీ జ్యోతి అనాథ వృద్ధాశ్రమాన్ని, రైటర్ బస్తిలో ఉన్న సత్య సాయి అనాధాశ్రమాన్ని సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సందర్శించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి వృద్ధులకు మరియు మానసిక వికలాంగులకు అందిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆశ్రమ నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు. వివిధ కారణాల వలన సంరక్షణ కష్టంగ ఉండడం వలన వచ్చిన వృద్ధులకు ఆహారం తదితర అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగ తెలిపారు. న్యాయమూర్తి అనాథ శరణాలయం ఆవరణ, కిచెన్ రూమ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. అనాథ శరణాలయంను సజావుగా



నిర్వహించాలని అన్నారు. జ్యోతి అనాథ వృద్ధాశ్రమంలో రిజిస్టర్స్ సరిగా లేకపోవడం వలన న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, న్యాయవాది మెండు రాజమల్లు పాల్గొన్నారు.

# రెండు రోజుల మగ బిడ్డను అమ్మిన కొన్న కేసులో ముగ్గురికి జైలు శిక్ష

కొత్తగూడెం లీగల్, మార్చి 10 – ప్రభాతవార్త:

మగ బిడ్డను అమ్మిన కేసులు సొంత తల్లిదండ్రులకు కొన్నవారికి ముగ్గురికి జైలు శిక్ష వేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కే.సాయి శ్రీ సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా 2016 అక్టోబర్ 7న కొత్తగూడెం గవర్నమెంట్ హాస్పటల్ నందు మేదరబస్తీకి చెందిన నందబాల బాల వరలక్ష్మి, నందబాల వెంకటేశ్వర్లు( భార్యాభర్తలు )కు మగ బిడ్డను జన్మించారు. అదే నెల 9వ తేదీన వారి రెండవ అబ్బాయికి ఆరోగ్యం బాగా లేనందున భర్త తాగుబోతు, భార్యా పిల్లలను కుటుంబం పట్టించుకోనందున భార్యాభర్తలు ఇరువురు కలిసి అప్పుడే పుట్టిన బిడ్డను సిరిసిల్లకు చెందిన గాజుల రవీందర్ కొంటాడని తెలిసి అమ్మ చూపగా, 80 వేల రూపాయలకు ఒప్పందం చేసుకొని 50 వేల రూపాయలు అడ్వాన్సా తీసుకొని 30 వేల రూపాయలు తదుపరిచేట్లుగా ఒప్పందం చేసుకొని ఆ అబ్బాయిని తీసుకొని వెళ్ళినాడు అని లక్ష్మీదేవి పల్లెకు చెందిన ఐసిడిఎస్ సూపర్వైజర్ పయ్యావుల రమాదేవి, 2016 అక్టోబర్ 13న కొత్తగూడెం3 వ టౌన్ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి రాజగోపాల్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో తొమ్మిది మంది సాక్షులను విచారించిన అనంతరం ముగ్గురిపై నేరము రుజువు కాగా ముగ్గురికి మనిషి ఒక్కంటికి మూడు సంవత్సరముల జైలు శిక్ష మరియు ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసెక్యూషన్ను అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి విశ్వశాంతి నిర్వహించారు. ప్రస్తుత సర్కిల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, నోడల్ ఆఫీసర్ జి ప్రవీణ్ కుమార్, కోర్ట్ లైజాన ఆఫీసర్ ఎస్కై అబ్దుల్ ఘని, కోర్టు ( కోర్టు డ్యూటీ ఆఫీసర్) బి.శోభన్ లు సహకరించారు.

# మనోవేదనకు గురై వ్యక్తి ఆత్మహత్య

జూలూరుపాడు, మార్చి 10 – ప్రభాతవార్త:



కుటుంబ కలహాల కారణంగా మనోవేదనకు గురి అయ్యి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన జూలూరుపాడు మండలం తవిసిగుట్ట తండాలో జరిగింది. వివరాలోకి వెళితే... తవిసి గుట్ట తండా గ్రామానికి చెందిన భూక్య నాగేశ్వరరావు తండ్రి పేరు మాంగన (34 సంవత్సరాలు) అను అతను కుటుంబ కలహాల కారణంగా ఈరోజు ఉదయం ఏడు గంటల సమయంలో ఇంట్లో నుండి వెళ్లిపోయినాడు అని ఆచూకీ కనబడడం లేదని ఆచూకీ కనుగొనవలసిందిగా జూలూరుపాడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా జూలూరుపాడు ఎస్సై రవి కేసు నమోదు చేసి, దర్యాప్తు వేగవంతం చేయగా సదరు నాగేశ్వరరావు చింతల తండ గ్రామ శివారు నగల భీముడు గండం గుట్ట పైన ఉన్నట్లు లొకేషన్ రాగా, పట్టి లొకేషన్ ఆధారంగా గుట్టపైకి ఎక్కి పోలీసులు నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు ఎక్కి చూడగా గుట్టపైన నాగేశ్వరరావు పురుగుల మందు తాగి మరణించి ఉన్నాడు. కుటుంబ కలహాల కారణంగానే తన అన్నయ్య మరణించినాడని మృతుడి తమ్ముడు భూక్య ప్రసాద్ ఫిర్యాదు ఇవ్వగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు యోగ, మెడిటేషన్ శిక్షకురాలు ప్రమీల

జూలూరుపాడు, మార్చి 10 – ప్రభాతవార్త:



పరీక్షా సమయంలో విద్యార్థుల్లో నెలకొన్న మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు మెడిటేషన్ యోగ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని యోగా శిక్షకురాలు బి ప్రమీల అన్నారు సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఎనిమిదో తరగతి విద్యార్థులకు యోగా మెడిటేషన్ క్లాసులు నిర్వహించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు ప్రతిరోజు మెడిటేషన్ యోగ ఆసనాలను నేర్పించడం జరుగుతుందన్నారు ఇటీవల యోగా మెడిటేషన్ క్లాసుల్లో పాల్గొన్న పదో తరగతి విద్యార్థులు కొందరు మానసిక ఒత్తిడి నుండి బయటపడినట్లు పేర్కొన్నారని ఇది ప్రతి ఒక్కరికి మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# బొగ్గు గనుల వేలంలో బీఎంఎస్ చెప్పిందే నిజం

## - నాడు వేలంపాట వద్దని తప్పు చేసిన సంఘాలు

## కార్మికులకు క్షమాపణ చెప్పాలి

కొత్తగూడెం, మార్చి 10 – ప్రభాతవార్త:



రాజకీయ ప్రేరేపితంగా ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘాలు కేసీఆర్ ప్రభుత్వంతో కలిసి సింగరేణి యాజమాన్యాన్ని వేలంలోపాల్గొనకుండా అడ్డుకోవడం వల్ల సింగరేని సంస్థ గత ఐదు సంవత్సరాలుగా ప్రతీ ఏడాది రూ.5 వేల కోట్ల టర్నోవర్ నష్టం, వెయ్యి కోట్ల నికర లాభ నష్టం చవిచూసిందని, నేటికీ రాజకీయ ప్రేరేపిత విషవలయాల నుంచి ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీలకు జ్ఞానోదయం కలిగిందని, కానీ సంస్థకు, కార్మికులకు జరిగిన నష్టానికి క్షమాపణ చెప్పాలని ఏబీకేఎంఎస్ కార్యదర్శి మాధవ్ నాయక్ అన్నారు. బీఎంఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 2019 నుంచి బి.ఎం.ఎస్. అనేక వేదికలపై బొగ్గు గనుల వేలంపాటలో పాల్గొంటేనే సింగరేణికి లాభం అని చెబుతూ వచ్చింది. బి.ఎం.ఎస్. జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇన్‌చార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలో, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి గారిని కలిసి, సింగరేణి బొగ్గు గనులు కేటాయించాలని కోరగా, వేలంపాటలో పాల్గొంటేనే గనులు సింగరేణికే కేటాయిస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే బి.ఎం.ఎస్. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ, గత బిఆర్ఎస్ తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోలేదని, ఏఐటియూసి, ఐఎన్‌టియూసి కార్మిక సంఘాలతో సహ కొన్ని జాతీయ కార్మిక సంఘాలని చెప్పుకునే వాళ్ళు గత కేసిఆర్ ప్రభుత్వ విషవలయంలో పడి రాజకీయ కారణాలతో కేంద్రం ప్రభుత్వం ప్రైవేటీకరిస్తుందనే తప్పుడు ప్రచారం చేసి కార్మికులను తప్పుదోవ పట్టించాయన్నారు. దాంతో కోయగూడెం ఓసీ3, జేవీర్ వోసీ 3..గనులు ప్రైవేట్ సంస్థల చేతిలోకి వెళ్లిపోయాయి. ఈ పరిస్థితికి బాధ్యులైన కార్మిక సంఘాలు కార్మికులకు క్షమాపణ చెప్పాలని బి.ఎం.ఎస్. డిమాండ్ చేస్తోంది. వేలం ద్వారా గనులు పొందితే రాష్ట్రానికి కేవలం 4 శాతం టాక్స్ మాత్రమే చెల్లించాలి. కానీ పాత విధానంలో నేరుగా గనులు కేటాయిస్తే 14 శాతం టాక్స్ చెల్లించాల్సి వస్తుంది. గత ప్రభుత్వ (కె.సి.ఆర్. ప్రభుత్వం) కుయుక్తుల వల్ల సింగరేణి సంస్థను నష్టపరిచారు. ఎంఎండిఆర్ ఆక్ట్ 1957 సవరణ 2015 చట్ట ప్రకారం కేంద్రం పారదర్శంగా గనుల కేటాయింపును రాజకీయ కారణాలతో ప్రైవేటీకరిస్తుందని తప్పుడు ఆరోపణలు చేసి కార్మికులను మోసం చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్‌కో, జెన్కో నుంచి రావాల్సిన బకాయిలు రూ.35,645 కోట్లు వసూలు చేయాలని డిమాండ్ చేశారు. వచ్చేనెల మొదటి వారం వరకు బకాయిలు చెల్లిచకపోతే సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు బీఎంఎస్ సిద్ధమవుతోందని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు వై.సారంగపాణి, వడ్డేపల్లి కుమారస్వామి, జీవీ కృష్ణారెడ్డి, గణేష్, భూక్యా శ్రీను, కృష్ణ, ఇనుపనూరి నాగేశ్వరరావు, ఉమామహేశ్వరరావులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవం

కొత్తగూడెం టౌన్, మార్చి 10 – ప్రభాతవార్త:



మహిళా దినోత్సవం సందర్భంగా 18వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి హైమావతి గారి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగాయి. మాజీ ఎంపీటీసీ కొల్లు పద్మ, తోట దేవిప్రసన్నలు హాజరు అయ్యారు. ఇందులో భాగంగా ఆర్‌పీ అరుణ, ఆశ వర్కర్ ప్రశాంతి, అగన్వాడీ టీచర్ శ్రీదేవి, వార్డులో మహిళను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాలలో ముందు వరుసలో ఉన్నారని రాబోవు రోజులలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 18 వార్డు మహిళా సోదరి సోదరీమణులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా పెద్దమ్మగుడి హుండీ ఆదాయం లెక్కింపు

**- 137 రోజులకు రూ.41.23 లక్షల ఆదాయం**

పాల్వంచ రూరల్, మార్చి 10 - ప్రభాతవార్త:





మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మగుడిలో భక్తులు వేసిన మొక్కులు, కానుకల హుండీలను సోమవారం విప్పి లెక్కించారు. 24.10.2024 నుంచి 9.03.2025 వరకు 137 రోజులకు గాను మొత్తం రూ.41,23,907 నగదుతో పాటు ఇంగ్లాండ్ 40 పౌండ్స్, జాంబియా 1 నోట్, భూటాన్ 1 నోటు, అమెరికా 173 డాలర్లు వచ్చాయి. అదే విధంగా హుండీలలోని మిశ్రమ బంగారం, వెండిని మూటకట్టి తిరిగి హుండీలో వేశారు. ఈ హుండీ లెక్కింపులో ఆలయ ఈవో రజినికుమారి, కొత్తగూడెం డివిజన్ పరిశీలకులు బేల్‌సింగ్, కరూర్ వైశ్యా బ్యాంక్ మేనేజర్, సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వరస్వామి కల్యాణం

రుద్రంపూర్, మార్చి 10 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియాలో వెంకటేశ్వరఖని వద్ద వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణము రంగ రంగ వైభోగంగా స్వామి వారి అమ్మవారి బ్రహ్మాండంగా జరిగింది వేలాది భక్తుల మధ్యలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణము బ్రహ్మోత్సవాలు జరుగుతున్నవి ఈ కార్యక్రమంలో సింగరేణి మేనేజ్మెంట్ కొత్తగూడెం ఏరియా కార్మికుల కుటుంబాలు చుట్టుపక్కల గ్రామాల భక్తులు పాల్గొనడం జరిగింది ఈ కార్య్ర.కమంలో సింగరేణి మేనేజ్మెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది పివికే మైన ఏజెంట్ మేనేజర్ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది.


# నిరంతరాయంగా మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలి

**- అవసరమైన నిధులకు ప్రతిపాధనలు తయారుచేయాలి**

**- ప్రతిఇంటికి మంచినీటిని సరఫరాచేయాలి**

**- పినపాక నియోజకవర్గ అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 10 ః



నిరంతరాయంగా మంచినీటి సరఫరాకు అవసరమైన అన్నిరకాల చర్యలు తీసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు పినపాక నియోజకవర్గంలోని అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మంచినీటి సరఫరా, ఉపాధిహామీ, మారుమూల గ్రామాల్లో అంతర్గతరోడ్లు, పెన్షన్లు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇప్పుడే ఎండలు మండుతున్నాయని, వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మంచినీటి సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిగ్రామంలో హ్యాండ్‌బోర్లు, పైప్‌లైన్ల నిర్మాణాలతో పాటు నీటిసరఫరా ఏర్పాట్ల కోసం అవసరమైన నిధుల కోసం ప్రతిపాధనలు సిద్ధం చేసి అందజేయాలన్నారు. ప్రతిఇంటికి ఖచ్చితంగా మంచినీరు సరఫరా చేయాలన్నారు. అన్నిగ్రామాల్లో స్థానికంగా నీటివనరులను సిద్ధం చేసుకోవాలన్నారు. మారుమూల గ్రామాల్లోని డొంకరోడ్లను, అంతర్గతరోడ్లను గుర్తించి ఉపాధిహామీ కింద నిర్మాణాలు చేపట్టేందుకు ప్రతిపాధనలు తయారుచేసి పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. రోడ్ల నిర్మాణానికి ఎమైనా సమస్యలుంటే వెంటనే నివేధిక తయారుచేసి సమర్పించాలని, అటవీశాఖ, రైతులతో సమస్య ఉంటే తనదృష్టికి తీసుకురావాలన్నారు. ఉపాధిహామీపనుల వద్ద అన్నిసౌకర్యాలు కల్పించాలన్నారు. పెన్షన్ పొందుతూ మృతిచెందినవారిని గుర్తించి కొత్తగా అర్హులైనవారి పేర్లను చేర్చాలని, మరణించినవారి భర్త లేక భార్య అర్హత కలిగిఉంటే వెంటనే ఇన్‌స్టంట్ పెన్షన్ కింద ప్రతిపాధనలు తయారుచేసి మంజూరుచేయాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమర్ధవంతంగా విధులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో మిషన్‌భగీరథ, గ్రిడ్, ఇంట్రా ఇంజనీర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీఎంలు, పీఆర్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

జూలూరుపాడు, మార్చి 10 - ప్రభాతవార్త:



మండల పరిధిలోని అనంతరం గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు గ్రామస్తులు సమిష్టిగా చేపట్టిన ఈ ఆలయ నిర్మాణానికి పురోహితులు పురాణం కామశాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పూజలు చేశారు. భూమి పూజా కార్యక్రమంలో యదళ్ళపల్లి వీరభద్రం, కళాశ్రీ, పూనం రాధాకృష్ణ కొరస రమేష్, బొర్రా ఉపేందర్, బచ్చల వంశీ, మలకం వీరభద్రం, వరుస నాగేశ్వరరావు, రావిళ్ళ నరేష్ దంపతులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి హైస్కూల్‌లో సావిత్రిబాయిపూలే వర్ధంతి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 10 ః

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని సింగరేణి హైస్కూల్‌లో సోమవారం చదువులతల్లి సావిత్రిబాయిపూలే 128వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం కళ్యాణి, ఉపాధ్యాయులు వేణు, కృష్ణబాబు, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.






## మహిళాలోకానికి సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివి: కొత్వాల

పాల్వంచ టౌన్, మార్చి 10 - ప్రభాతవార్త:



మహిళల ఔన్నత్యాన్ని సమాజంలో చాటి చెప్పి, మహిళా లోకానికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మమరువలేనివని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, క్రాంతి జ్యోతి, మాతా సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా సోమవారం పాల్వంచ యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కొత్వాల సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... ఎన్నో ఏళ్లుగా విద్యకు దూరమై, నిరక్షరాసులుగా వున్నా మహిళలకు, బలహీన వర్గాల మహిళలకు అక్షరాభ్యాసం చేయించిన ఘనత ఆమెదేనన్నారు. గ్రామాల్లోని మహిళలకు తానే స్వయంగా అక్కడకు వెళ్లి చదువు చెప్పిన ఘనత పూలేదన్నారు. ఆమె ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమానికి పాల్వంచ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ అధ్యక్షత వహించగా పాల్వంచ మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, పైడిపల్లి మనోహర్, కందుకూరి రాము, దారా చిరంజీవి, ఉండేటి శాంతివర్ధన్, ముళ్ళపాటి శ్రీకాంత్, షేక్ షఫి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పిన మిలియన్ మార్చ్ కార్యక్రమం

పాల్వంచ టౌన్, మార్చి 10 - ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమంలో మార్చి 10-2013 తెలంగాణ ఉద్యమాన్ని ఒక మలుపు తిప్పిన మిలియన్ మార్చ్ కార్యక్రమానికి ఆనాటి పొలిటికల్ జేఏసీ అధ్యక్షులు, ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో సకల జనులు పాల్గొని ట్యాంకు బండి ముళ్లకంచెలను బద్దలు కొట్టి తెలంగాణ జెండాను ఎగరవేసి ఉద్యమ స్ఫూర్తిని రగిలించారని ఉద్యమకారులు గుర్తు చేసుకున్నారు. ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వానికి ఆనాటి తెలంగాణ ఉద్యమ నాయకులకు మిలియన్ మార్చ్ ఉద్యమ స్ఫూర్తి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఇలాంటి మిలియన్ మార్చ్ లో లక్షలాది మంది పాల్గొని తెలంగాణ 2014 జూన్ 2వ తేదీన సాధించుకున్నాము. మండలాల్లో ఉన్న జేఏసీ నాయకులను ఉద్యమకారులను కలుపుకుని మిలియన్ మార్చ్ స్ఫూర్తి ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. అందరూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ఉద్యమకారుల ఆకాంక్షను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు 250 గజాల ఇంటి స్థలం,కట్టుబడికి ఐదు లక్షల రూపాయలు, ఉద్యమకారులకు పెన్షన్ ప్రకటించినవి కాకుండా రాష్ట్ర సాధక ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు,ఉచిత ప్రయాణ కార్డులు,ఉద్యమకారుల సంక్షేమ బోర్డును పది వేల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయాలని, కోరుతున్నాము. మిలియన్ మార్చ్ స్ఫూర్తిని కొనసాగించాలని కోరుతూ మిలియన్ మార్చ్ ఉద్యమ స్ఫూర్తి తెలంగాణ ఉద్యమ అభినందనలు తెలిపారు . పాల్వంచ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో బరగడి దేవదానం,నబీ సాహెబ్,పగడాల కరుణాకర్ రెడ్డి,మంజూరు, శనగ రామచందర్ రావు,వన్నాపురం శ్రీనివాసరావు,బుడగం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు, మార్చి 10, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, డీఎస్పీ రవీందర్ లతో కలిసి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన జిల్లా లో ఉన్న సందర్భంగా ఏర్పాట్లపై సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంగళవారం తెలంగాణ గవర్నర్ దత్తత తీసుకున్న జిల్లాలోని తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామమునకు వస్తున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, అనంతరం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుంటారని అన్నారు. గవర్నర్ పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విజయవంతం చేయాలని ఆదేశించారు. షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలు నిర్వ హించాలని సూచించారు. పరిశుభ్ర పనులు చేపట్టాలని, అతిథి గృహంలోని గదులను శుభ్రం చేయాలని, శానిటేషన్ చేయాలని సంబం ధిత అధికారులను సూచిం చారు. గవర్నర్ పర్యటన ఏర్పాట్లను కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ఎటువంటి లోటు పాట్లు లేకుండా పకడ్బందీగా చేయాలని అధికారులను సూచిం చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ములుగు, తాడ్వాయి మండలంఎంపిడిఓలు, తహసీల్దార్లు, ఎం పీఒలు, తదితరులు పాల్గొన్నారు.





## ఆళ్లపాడు మైనర్ కాలవను పరిశీలించిన ఎస్ ఈ వాసంతి

**- నీటిని వృధా కాకుండా పంట పొలాలను తడుపుకోవాలి**

బోనకల్, ప్రభాతవార్త :



నీటిని వృధా చేయకుండా పొలాలు తడుపుకోవాలని ఎన్ ఎస్ పి ఎస్ ఈ వాసంతి రైతులను కోరారు. మండల పరిధిలోని ఆళ్లపాడు మైనర్ కాలువను సోమవారం ఆమె అధికార బృందంతో కలిసి పరిశీలించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఎన్ ఎస్ పి ఎస్ ఈ స్థాయి అధికారి గ్రామస్థాయికి వచ్చి క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితిని గమనించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నీటిని విడుదల చేసిన సంఘటన ఆళ్లపాడు మైనర్ రైతులకు దక్కిందని అన్నారు. పత్రికా కథనాలకు స్పందించిన ఎస్ ఈ వాసంతి ప్రత్యేకంగా ఆళ్లపాడు వచ్చి రైతులతో సమావేశం అయ్యారు. సకాలంలో తమ పంటలను కాపాడాలని ప్రాదేయపడిన రైతుల కోరిక మేరకు స్పందించిన ఎస్ ఈ పాలేరులో కొంతమేరకు నీరు వచ్చిన తర్వాత ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆదివారం నుండి ఆళ్లపాడు మైనర్ కు నీటిని విడుదల చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సాధ్యమైనంతవరకు ఆళ్లపాడు మైనర్ కు నీరు ఎక్కువగా సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. రైతులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నీరు వృధా కాకుండా ప్రతి రైతు పొలం కు తడివేయాలని సూచించారు.

**- మహిళా అధికారి చొరవకు ప్రత్యేక ధన్యవాదాలు..**

మైనర్ కాలువను పరిశీలించిన మహిళా అధికారి చొరవకు ఆళ్లపాడు రైతులు ధన్యవాదాలు తెలిపారు. 40 సంవత్సరాల చరిత్రలో సాగర్ నీటి కోసం అనేక మార్లు తాము రోడ్ ఎక్కినప్పటికీ ఎస్ ఈ స్థాయి అధికారి తమ గ్రామానికి వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేసి రైతులతో మాట్లాడి ప్రత్యేకంగా ఆళ్లపాడుకు నీటిని అందించటం కోసం చర్యలు తీసుకున్న సంఘటన ఏనాడు లేదని బాధిత రైతులు తెలిపారు. తాము పడుతున్న ఇబ్బందిని గమనించిన ఎన్ ఎస్ పి ఎస్ ఇ వాసంతి ప్రత్యేకంగా తమ గ్రామ రైతులను కాపాడేందుకు క్లిష్ట పరిస్థితుల్లో నీటి విడుదల చేయించారని అందుకు తామంతా ఆమెకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆళ్లపాడు రైతులు పారా వెంకట మోహన్ రావు ,కాలసాని నాగేశ్వరరావు, అల్లిక లక్ష్మీనారాయణ అల్లిక అబ్బయ్య , మలాది ఉపేందర్ ,వేముల నరేష్, పారా నారాయణరావు తదితరులు తెలిపారు. తమ పంటల పరిస్థితిని సకాలంలో గమనించి నీటి విడుదలకు స్థానిక డి ఈ తమ్మారావు వెంకటేశ్వర్లు, ఏఈ పిల్లలమర్రి ఏడుకొండలు ఉన్నతాధికారులకు తెలియజేసి పంటలను కాపాడేందుకు కృషి చేశారని కొనియాడారు.

# ఉపాధ్యాయులు ఇంగ్లీషులో మెలకువలు నేర్చుకోవాలి

సెక్టోరల్ అధికారి అర్షం రాజు

**వెంకటాపూర్, మార్చి 10, ప్రభాతవార్త :** ఒకటి నుంచి ఐదవ తరగతి చదివే విద్యార్థులు ఇంగ్లీషులో భాషలో మాట్లాడుటకు మరియు ఇంగ్లీష్ లో మెలకువలను నేర్పించుటకు గాను దిశా ఫౌండేషన్ వారి సహకారంతో జిల్లా విద్యాశాఖాధికారి పాణిని గారి ఆధ్వర్యంలో ఈ రోజు మోడల్ స్కూల్ జవహర్ నగర్ యందు మండలానికి ఆరు చొప్పున 54 పాఠశాలల్లో ఇంగ్లీష్ బోధించే ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరైన సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారి అర్షం రాజు మాట్లాడుతూ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని, దిశ ఫౌండేషన్ వారు అందచేసే మెటీరియల్ సహకారంతో వీడియో లెస్సన్స్ ద్వారా బోధన చేయాలని సూచించారు...ఈ శిక్షణ కార్యక్రమంలోనే ప్రతి పాఠశాలకు వీడియో పాఠాల మెమరీ కార్డ్, వర్క్ బుక్ లు, ఫ్లాష్ కార్డ్ లు మరియు ఇతర బోధనోపకరణాలు అందజేయడం జరుగుతుందని తెలిపారుమొదటి దశలో 54 పాఠశాలలు ఎన్నుకొని ఉపాధ్యాయులకు ట్రెనింగ్ ఇచ్చి ఈ కార్యక్రమాన్ని అమలు పరచడం జరిగిందని, ఈ కార్యక్రమం ద్వారా 80 రోజుల్లోనే విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడేందుకు ప్రయత్నం చేస్తున్నారని వీడియో పాఠాల పట్ల పిల్లలు ఉత్సాహం చూపిస్తున్నందున గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం మరో 54 పాఠశాలలను ఎంపిక చేసి ఈరోజు మోడల్ స్కూల్ జవహర్ నగర్ నందు ఇంగ్లీష్ బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దిశా ఫౌండేషన్ ప్రతినిధులు ఐశ్వర్య, ప్రతిభ, ముబీన్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలి

అయి కోఆర్డినేటర్ గుల్లపల్లి సాంబయ్య



**ములుగు, మార్చి 10, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో అలింకో సమగ్ర శిక్ష వారి సౌజన్యంతో జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని గారి ఆధ్వర్యంలో దివ్యాంగ పిల్లలకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమమును నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఐ ఈ కోఆర్డినేటర్ గుల్ల పెల్లి సాంబయ్య గారు మాట్లాడుతూ ఇచ్చిన వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, చెవిటి మిషన్లు, రోలేటర్, టి ఎల్ ఎం కిట్లు మొదలైన పరికరాలను సక్రమంగా వినియోగించుకునేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అలాగే పరికరాలకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్నా, వారి మండల పరిధిలోని ఐ. ఈ.ఆర్.పిలను సంప్రదించాలని, అలాగే ప్రతి సంవత్సరం ఎస్ ఎస్ ద్వారా భవిత పాఠశాలలోకి వచ్చే దివ్యాంగులకు రవాణా భత్యమును, సాధారణ పాఠశాలలో విద్య అభ్యసించే దివ్యాంగ పిల్లలకు ఎస్కార్ట్ అలవెన్స్ ను, దివ్యాంగ విద్యార్థినులకు స్కాలర్షిప్ అందించడం జరుగుతుందని చెప్పడం జరిగింది. అంతే కాకుండా వచ్చే విద్యా సంవత్సరం నుండి భవిత సెంటర్ లలో జరిగే ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ క్యాంపులను వినియోగించుకోవాలని, అర్హతలను నిర్ధారించుటకు ప్రతి సంవత్సరం జరిగే మెడికల్ అసెస్మెంట్ క్యాంప్ లకు పెద్ద ఎత్తున హాజరై పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. అనంతరం ములుగు మండల విద్యాశాఖాధికారి శ్రీ శ్రీనివాసులు గారు మాట్లాడుతూ దివ్యాంగులకు సేవ చేస్తే దేవునికి సేవ చేసినట్లేనని, దానికి దేవుడిచ్చిన మంచి అవకాశంగా భావించాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్స్ అర్షం రాజు, శ్రీనివాస్ రెడ్డి, ములుగు మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసులు గార్లు, అలిన్ కో ప్రతినిధి ప్రీతి గారు, ఆడియాలజిస్ట్ రతన్ సింగ్ గారు, ఐ ఈ ఆర్ పి లు, దివ్యాగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ బ్యాంకు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత సేవింగ్ అకౌంట్స్ అందజేత

బోనకల్, ప్రభాతవార్త:



మండల పరిధిలోని రావినూతల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ఎస్బిఐ బోనకల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఉచితంగా సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ బుక్స్ ను బ్రాంచ్ మేనేజర్ ఎం మల్లిక్, క్యాషియర్ హబీబ్ పాషా అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఖాతాలు విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడతాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ఉపేందర్, హిందుజా, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జిఎస్పి ములుగు జిల్లా అధ్యక్షుడిగా పూనెం ప్రతాప్ ఎన్నిక...

ఆదివాసి అస్తిత్వంకై పోరాడాలని.రాష్ట్ర అధ్యక్షులు పాయం పిలుపు

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాతవార్త:** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో అత్యవసర రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేసారు. ఈసమా వేశంలో రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి అధ్యక్షతన రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ హాజరై ఈ సందర్భంగా మాట్లా డారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి చట్టాలు పూర్తిస్థాయిలో అమలు జరిగేంతవరకు గొండ్వాన సంక్షేమ పరిషత్ పోరాడుతుందన్నారు. ఏజెన్సీ న్యాయ కళాశాల ఏర్పాటు చేసేంతవరకు ప్రభుత్వం పై దండయాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు.కొన్ని అనివార్య కారణాల వల్ల ములుగు జిల్లా కమిటీని రాష్ట్ర కమిటీ అడ్వైజర్ కమిటీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కమిటీని చేర్పులు మార్పులు చేస్తూ, ములుగు జిల్లా అధ్యక్షులుగా పూనెం ప్రతాప్ ఎన్నుకోవడం జరిగిందన్నారు., ములుగు జిల్లా జిఎస్పి సంఘ కార్యక్రమ బాధ్యతలు పూర్తిగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకో బడ్డ పూనెం ప్రతాప్ తీసుకుంటారని తె తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆదివాసి సీనియర్ అడ్వకేట్, అడ్వైజర్ కమిటీ సభ్యులు పర్శిక సోమరాజు,రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో రూ.1000 కోట్లతో అభివృద్ధి పనులు

-15 నెలల్లో ఎంతో అభివృద్ధి చేశాం
-విలేకరులతో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాఘమయి దయానంద్



సత్తుపల్లి మార్చి 10 ప్రభాతవార్త :

సత్తుపల్లి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ సహకారాలతో 15 నెలల పాలనలో దాదాపు 1000 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు పూర్తి చేయగా, మరికొన్ని పనులు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు వివరించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తను ఎమ్మెల్యేగా గెలిచి 15 నెలల కాలంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రులైన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారాలతో కోట్లాది రూపాయల విలవైన పనులు కొన్ని పూర్తి చేయగా మరికొన్ని పనులు కొనసాగుతూ ఉన్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివరించారు. తాను మహిళా ఎమ్మెల్యే అయినప్పటికీ నియోజకవర్గంలో 15 నెలల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు జిల్లా ముగ్గరు మంత్రులు సహాయ సహకారాలతో అభివృద్ధి సంక్షేమ పథకాలు పరుగులు పెట్టేస్తున్నానని ఈ పనులు చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని వీటిని ప్రజలు తిప్పి కొట్టాలని ఆమె అన్నారు . నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు చేశారని, అలాగే యంసూరు మండలం కల్లూరు గూడెంలో అధునాతన టెక్నాలజీస్ తో రూ 240 కోట్ల రూపాయలతో నూతన పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నామని, అలాగే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కింద 24 కోట్ల రూపాయలు, ఈజీఎస్ నిధులతో 34 కోట్ల రూపాయలు సి ఆర్ ఆర్ బి టి రోడ్లు ఏర్పాటుకు 40 కోట్ల రూపాయలు ఎమ్మార్ ఆర్ బీటీ రోడ్లకు 15 కోట్లు డి ఎం ఎఫ్ టి సీసీ రోడ్లుకు 22 కోట్లు ఎస్ డి ఎఫ్ సి సి రోడ్లకు 10 కోట్లు సి ఎస్ ఆర్ సి సి రోడ్లకు నాలుగు కోట్లు అదేవిధంగా రేజర్ల భూ నిర్వాసితులకు రెండు కోట్లు యాతాలకుంట సీతారామ ప్రాజెక్ట్ టన్నేల్ నిర్వాసితులకు 15 కోట్లు నర్సింగ్ కళాశాలకు 18 కోట్లు ఆర్ అండ్ బి రోడ్లకు 56 కోట్లు సత్తుపల్లి సెంట్రల్ లైటింగ్ షాపింగ్ కాంప్లెక్స్ కు 6 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 775 మందికి మూడు కోట్ల రూపాయలు అదేవిధంగా వివిధ వ్యాధులు సోకినటువంటి వారికి 240 మందికి ఎల్ఓసి కింద మూడు కోట్ల రూపాయలు తదితర అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద వివరించటం జరిగింది. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లు దోమ ఆనంద్ బాబు భాగం నీరజా చౌదరి సీనియర్ కాంగ్రెస్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరావు చల్లగుల్ల నరసింహారావుగాది చెన్నారావు తోట సుజలా రాణి ఎస్ చంద్రశేఖర్ రెడ్డి మందపాటి ముత్తారెడ్డి పసుమర్తి చందర్రావు కమల్ పాషా భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఐదు మండలాలకు చెందిన కాంగ్రెస్ ప్రముఖులు హాజరైన వారిలో ఉన్నారు.

# మహిళలను కోటేశ్వరులను చేయటమే ప్రభుత్వ ధ్యేయం

-మహిళ ఉత్పత్తుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే



సత్తుపల్లి మార్చి 10 ప్రభాత వార్త :

రాష్ట్రంలో మహిళలను కోటేశ్వరులను చేయటమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయంగా పెట్టుకున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్అన్నారు. సత్తుపల్లి పట్టణంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సత్తుపల్లి మండలం లోస్వయం సహాయక సంఘాల ఉత్పత్తి ప్రదర్శన కార్యక్రమాన్ని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు ప్రారంభించారు. అనంతరం స్వయం సహాయ సంఘాలు స్వయంగా తయారుచేసిన వివిధ రకాల ఉత్పత్తులను ఎమ్మెల్యే దంపతులు పరిశీలించి మహిళలను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయుటమే ప్రధానంగా వారికి వడ్డీ లేని రుణాలను బ్యాంకుల ద్వారా అందిస్తూ ఉందని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో మహిళల కోసం వారి కుటుంబ అభివృద్ధి కోసం ఉచిత బస్ ప్రయాణం, ఉచిత కరెంట్, 500 రూపాయలకు గ్యాస్ పథకం, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు, స్వయం ఉపాధి పథకాలకు బ్యాంకులు ద్వారా రుణాలు ఇలా పలు కార్యక్రమాలు మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే రాగమయి ఈ సందర్భంగా గుర్తు చేశారు.మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రాణించాలని సాటి మహిళగా మనందరం అత్యున్నతక స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మార్వో ఆఫీసులో ఎండాకాలం సందర్భంగా నూతన చలివేంద్రం ను ఎమ్మెల్యే ప్రారంభించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు ఎమ్మార్వో యోగేశ్వరరావు ఏపీఎం సత్య వర్ధన రాజు ఐకెపి అధికారిని రత్న కుమారి ఎస్సై కవిత కాంగ్రెస్ నాయకులు చల్ల గుల్ల నరసింహారావు తోట సుజలా రాణి భీమిరెడ్డి సుబ్బారెడ్డి జక్కుల ప్రభాకర్ మహిళా ఉద్యోగులు, గ్రామ దీపికలు, డ్వాక్రా మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మ్యూజియం పనులు ఈనెల 20వ తేదీ నాటికి పూర్తి కావాలి

-ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



భద్రాచలం, ప్రభాతవార్త :

గిరిజన ఆచార వ్యవహారాలు, సంస్క ృతి సాంప్రదాయాలు బాహ్య ప్రపంచానికి తెలిసే విధంగా పర్యాటకుల కోసం ముస్తాబు చేస్తున్న ట్రైబల్ మ్యూజియం పనులు ఈనెల 20వ తేదీ నాటికి పూర్తి కావాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను యూనిట్ అధికారులు మరియు గిరిజన ప్రతినిధులు మ్యూజియం కమిటీతో కలిసి ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీచ్ వాలీబాల్, బాక్స్ క్రికెట్ గ్రౌండ్, బోటింగ్ కు ఏర్పాటు చేస్తున్న చెరువును ప్లాస్టరింగ్ పెయింటింగ్ పనులు పది రోజులలో పూర్తి చేయాలని, మ్యూజియం పరిసరాల చుట్టూ పూర్తి స్థాయిలో శుభ్రం చేయించాలని, స్వాగత ద్వారం పక్కన ఖాళీ స్థలంలో పర్యాటకులు సందర్శించే విధంగా అందంగా పార్కు ఏర్పాటు చేయాలని, అలాగే గిరిజన కల్చర్ కు సంబంధించిన వాల్ పెయింటింగ్ చిత్రాలను పరిశీలించి గిరిజనుల కట్టుబాట్లు మరియు వ్యవసాయం, జరుపుకునే పండుగల చిత్రాలు కనువిందు కలిగేలా వేయించాలని అలాగే పాతకాలపు ఇండ్లలో ఉండే వస్తువులు ఏ విధంగా అమరుస్తారో పూర్తిస్థాయిలో చూపరులకు ఆకట్టుకునేలా సర్దుబాటు చేయాలని అన్నారు. గిరిజనుల సాంప్రదాయమైన పెళ్లి తంతుకు సంబంధించిన వస్తువులు మరియు గిరిజనుల ఆరాధ్య దైవంకు సంబంధించిన చరిత్ర, దేవతల ప్రతిమలు, సమ్మక్క సారక్క గద్దెలు ప్రత్యేకంగ డిజైన్ చేయించి అమర్చాలని అన్నారు. సంబంధిత మ్యూజియం కమిటీ సభ్యులు పనులు వేగవంతం చేసి 20 తారీకు తప్పనిసరిగా అయిపోయే విధంగా శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, డి ఈ హరీష్, ఏ ఈ రవి, ఏపీ ఓ పవర్ వేణు, ఈవో జిపి శ్రీనివాసరావు, హెచ్ ఓ చిట్టిబాబు, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది

-ఎమ్మెల్యే పాయం
-అడిగిన వెంటనే 500 ఎకరాలకు పైగా పొలాలకు సాగునీరు విడుదల
-హర్షం వ్యక్తం చేసిన రైతులు

బూర్గంపహాడ్ ,మార్చి 11,ప్రభాతవార్త:



ఉమ్మడి జిల్లా కు సాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రతిష్టాత్మక సీతారామ ప్రాజెక్టు ద్వారా బూర్గంపహాడ్ మండల పరిధిలోని దోమల వాగు ప్రాంత రైతుల పంట పొలాలకు పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు వెంకటేశ్వర్లు సోమవారం విద్యుత్ మోటార్ స్విచ్ ఆన్ చేసి దోమల వాగులోకి నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి తో పాటు రైతుల సంక్షేమం , అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని అన్నారు. రైతు సంతోషంగా ఉంటే రాష్ట్రం బాగుంటుంది అన్నారు. నీటి విడుదలతో 600 ఎకరాలకు సాగునీరు అందుతుందని రైతులు రెండు పంటలు పండించి అధిక దిగు దిగుబడి సాధించాలని ఆకాంక్షించారు . ఇంకొక మోటర్ కూడా ఏర్పాటుచేసి పూర్తి స్థాయిలో ఇంకా ఎక్కువ ఎకరాలకు సాగునీరు అందేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రజా పాలనలో ప్రతి రైతు సంతోషంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే రెండు లక్షల లోపు ఉన్న రుణాల మాఫీ చేయించా మనీ పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఎక్కడైనా ఏ గ్రామంలోనైనా సమస్యలు ఉన్నట్లయితే స్వయంగా తనని కలవాలని ఆ సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు. హర్షం వ్యక్తం చేసిన రైతులు బూర్గంపహాడ్ మండల పరిధిలోని దోమల వాగు ప్రాంతం గుండా సీతారామ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సాగునీరు వెళ్తున్న క్రమంలో ఈ ప్రాంత రైతులకు సుమారు 600 ఎకరాలకు సాగునీరు అందిస్తే ఈ ప్రాంత రైతులకు అధిక దిగుబడి సాధించే అవకాశం ఉంటుందని స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్ల దృష్టికి స్థానిక నాయకులు రైతులు తీసుకెళ్లారు. తక్షణమే స్పందించి ఇరిగేషన్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడి హామీ ఇచ్చారు . ఇచ్చిన మాట తప్పకుండా రైతు పక్షపాతి గా రైతులకు నీరు విడుదల చేయడం పట్ల నాయకులు రైతులు హర్షం వ్యక్తం చేశారు. సీతారామ ప్రాజెక్టు నీరు విడుదల అయితే ఈ ప్రాంతం లోని రైతులందరూ కు నీటి సమస్య తీరి గ్రౌండ్ లెవెల్ లో వాటర్ నిలువ ఉండటం వల్ల పంట పొలాలు అధిక దిగుబడులు సాధించేందుకు అవకాశం కల్పించినందుకు ఈ ప్రాంత రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు ఈ ప్రాంత రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల సంబధిత శాఖ సీఈ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ తెల్లం వెంకటేశ్వర్లు, డీఈ శ్రీనివాస్, ఏఈ గణేష్ , మండల పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ, మాజీ ఉప సర్పంచ్ పోతు రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీపీ కైపు రోసి రెడ్డి భజన సతీష్, యువజన నేత భజన ప్రసాద్, రేపు శ్రీనివాస్ రెడ్డి , బాదం రమేష్ రెడ్డి, బాదం నాగిరెడ్డి, చల్లా వెంకటనారాయణ, ఇంగువ రమేష్, మాజీ మండల అధ్యక్షులు పూల పల్లి సుధాకర్ రెడ్డి బూర్గంపహాడ్ టౌన్ ప్రెసిడెంట్ మందా నాగరాజు ,చిప్ప రాజు ,దాసరి సాంబ ,నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ శ్రేణులు,స్థానిక రైతులు, పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దునుకు రాము, మండల కోఆర్డినేటర్ సింప్లీ సాయి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిహెచ్‌సి వైద్యశాల కోసం స్థల పరిశీలన

బూర్గం పహాడ్ ,మార్చి 11,ప్రభాతవార్త:



మండల పరిధిలోని మోరపల్లి బంజర్ పంచాయితీ మర్రికుంట గ్రామం ప్రాంతంలో సర్వే నెంబర్ 234లో ఉన్నటువంటి ప్రభుత్వ భూమి 5.22 (ఐదు ఎకరాల 22 కుంటలు) ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సోమవారం స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థలం గత నెల రోజుల క్రితం రెవిన్యు అధికారులు చేసిన సర్వే ప్రకారం వైద్యశాలకు అనుకూలంగా ఉంటుందని చెప్పడంతో రికార్డులో ఉన్న స్థలాన్ని పరిశీలించారు. ఈ ప్రభుత్వ భూమిలో ఉన్నవారికి రెవెన్యూ నుంచి నోటీసులు అందించడం జరిగిందని 5.22 ఎకరాలు భూమి ఉందని ఆయన దృష్టికి రెవెన్యూ అధికారులు తీసుకురాగా ప్రభుత్వ భూమి విషయంలో ఎవరైనా ఇబ్బంది చేస్తే వెంటనే అట్టి వారిపై కేసులు సైతం వెనకాడ వద్దని, యాసంగి పంట అనంతరం చుట్టూ ఫెన్సింగ్ పోల్స్ వేసి స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని రెవెన్యూ అధికారుల ను ఆదేశించారు. ఆయన వెంట బూర్గంపాడు డిప్యూటీ తాసిల్దార్ రామ్ నరేష్, సర్వేరు, రెవెన్యూ అధికారులు ఉన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం, మార్చి 10, ప్రభాతవార్త**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, పరిశీలించి పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అన్నారు. సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన బేతిని అప్పారావు చీపురికుంట చెరువు (సర్వే నెంబర్ 280 లో 6



ఎకరాల 1 గుంట)కు నిధులు కేటాయించి పునరుద్ధరణ, ఆక్రమణల తొలగింపు, రక్షణ కల్పించుటకు చర్యలు తీసుకోవాలని కోరగా మండల తహసిల్దార్, నీటి పారుదల శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రఘునాథ పాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన టి. శ్రీనివాస్ రావు తన సంతకం ఫోర్జరీ చేసి సర్వే నెంబర్ 284 లో 38 గుంటల తప్పుడు డాక్యుమెంట్ తయారు చేసి పాస్ బుక్ పొందటంపై విచారణ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ రఘునాథపాలెం మండలంకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సింగరేణి మండలానికి చెందిన సయ్యద్ చాంద్ పాషా సర్వే నెంబర్ 161 నందు ఉన్న పట్టా భూమిలో 1981 సంవత్సరంలో ఇల్లు కట్టుకొని ఉంటున్నానని, ఈ ఇంటి స్థలం నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, అధికారులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల ఐక్యత చాటుతాం

**ఇండ్ల స్థలాల సాధనకు ఉద్యమం**

**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య**

**ఖమ్మం మార్చి 10, ప్రభాతవార్త:**

జర్నలిస్టుల ఐక్యతతోనే సమస్య పరిష్కారం అవుతుందని, ఇళ్ల స్థలాల సాధన కోసం ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిందని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య పేర్కొన్నారు. సోమవారం టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నగరంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్లో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పల్లా కొండలరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు...రాష్ట్రంలో రెండు జర్నలిస్ట్ యూనియన్లు ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే వారికి వత్తాసు పాడుతూ జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపునయ్య ఆరోపించారు. జర్నలిస్టుల సమస్యలపై స్పందించకుండా నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నిరంకుశ విధానాలను వ్యతిరేకిస్తూ జర్నలిస్టుల సమస్యలపై నికరంగా పోరాడే టీడబ్ల్యూజేఎఫ్‌ను ఆశ్రయిస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు ఫెడరేషన్ యూనియన్ లో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష లు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు రాజశే ఖర్, జాతీయ నాయకులు ఆనందం , ,జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి జక్కంపూడి కృష్ణ , సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, ఎగినాటి మాధవరావు, మానుకొండ రవి కిరణ్, యాకేష్, కూరాకుల గోపీ, ఎస్.కె జానీపాషా, రమేష్, పెండ్ర అంజయ్య, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, మధుశ్రీ, సంజీవరావు, షేక్ సుభాన్ , మాధవరావు, అయ్యా బాలకృష్ణ , కృష్ణారావు, వెంకటే శ్వర్లు, నాగుల్ మీర, విష్ణు, శ్రీధర్, రామ కృష్ణ నాయక్, నాగమణి, రామచంద్రమూర్తి పాల్గొన్నారు.

# విధులను పారదర్శకంగా సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**రెవెన్యూ శాఖపై అత్యధిక దృష్టి ఉంటుంది**

**భూ చట్టాలపై పూర్తిగా అవగాహన ఉండాలి**

**ప్రజలకు సేవా దృక్పథంతో మన విధులు నిర్వహించాలి**

**టిటిడిసిలో రెవిన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్ లకు నిర్వహించిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, మార్చి 10, ప్రభాత వార్త:**

విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, స్థానిక టి.టి.డి.సి. లో రెవెన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్లకు సర్వీస్ అంశాలపై నిర్వహించిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... మనం ప్రతిరోజు చేయాల్సిన విధులు, బాధ్యతలను పక్కాగా నిర్వహించేందుకు శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడతాయని, రెవెన్యూ శాఖలో నిష్ణాతులైన ట్రెయినర్లు అందించే రెండు రోజుల పాటు శిక్షణను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు. ప్రజలకు సేవలు అందించే సమయంలో మనం చేయాల్సిన ప్రతి పనికి ఖచ్చితమైన రూల్ పొజిషన్ ఫాలో కావాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలు, వివిధ పనుల కోసం జారీ చేసే మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మన విధి నిర్వహణతో ప్రజలకు ఏ విధంగా సహాయం అందిస్తామనే ధోరణిలో మన ఆలోచనలు ఉండాలని, ప్రజలతో మమేకం అవుతూ పనిచేసే రెవెన్యూ శాఖ చాలా కీలకమైందని, 250 సంవత్సరాల చరిత్ర మన శాఖకు ఉందని, అందరికంటే అధికంగా ఫోకస్ మనపై ఉంటుందని అన్నారు. రెవెన్యూ చట్టాలు, రెవెన్యూ వ్యవస్థ పట్ల పూర్తిగా అవగాహన ఉండాలని అన్నారు. క్షేత్రస్థాయి పరిధిలో ఎప్పటికప్పుడు గమనిస్తూ నూతన పద్ధతులను త్వరగా అర్థం చేసుకోవాలని, సమస్యాత్మక పరిస్థితులలో వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. భూ చట్టాలపై పూర్తి అవగాహన ఉండాలని, మనకు వచ్చే ప్రతి దరఖాస్తును చట్టం ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని, భూ లావాదేవీల పరిష్కారంలో ఎటువంటి అవకతవకలకు పాల్పడవద్దని, నియమ నిబంధనలకు అనుగుణంగా విధులను నిజయితీగా చేయాలని అన్నారు. మనం చేసే మంచి పని ప్రజలందరికీ ఉపయోగపడాలని, మన పేరు గుర్తు లేకపోయినా, మన పని శాశ్వతంగా గుర్తుంటుందని అన్నారు. నిజాయితిగా పని చేయాలని, ఒకసారి దారి తప్పితే అస్థిత్వం కొల్పోతామని, కాగితాల మీద మాత్రమే ఆధారపడకుండా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాస్తవాలను తెలుసుకుంటూ విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజల కోసం మాత్రమే మనం ఉన్నామని గుర్తుంచు కోవాలని అన్నారు. విధి నిర్వహణలో ఎప్పుడు ఒత్తిడికి గురి కావద్దని, ప్రణాళిక ప్రకారం పని చేయాలని కలెక్టర్ తెలిపారు. హెల్త్, ఫ్యామిలీ, వర్క్, వర్షిప్ లను సమాంతరంగా బ్యాలెన్స్ చేయాలని అన్నారు. అనంతరం పని ప్రదేశాల్లో ఉద్యోగులకు ఉన్న సౌకర్యాలు, సమస్యల గురించి కలెక్టర్ తెలుసుకున్నారు. జూనియర్ అసిస్టెంట్ మెరుగ్గా పని చేసేందుకు వీలుగా కార్యాలయాల్లో సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు, విశ్రాంత ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ సురేశ్ పొద్దర్, కలెక్టరేట్ పర్యవేశకులు టి. కరుణాకర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రోత్సహిస్తే అద్భుతాలు వెలుగులోకి

**కమిషనర్ సతీమణి చైర్ పర్సన్ నిష్టాశర్మ**

**క్రైమ్ ఖమ్మం మార్చి 10 ప్రభాతవార్త**

ఆసక్తి కలిగిన విద్యార్థులను ప్రోత్సహిస్తే అద్భుత ఆవిష్కరణలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందని పోలీసు కమిషనర్ సతీమణి చైర్ పర్సన్ నిష్టా శర్మ అన్నారు, ఖమ్మం నగరంలోని శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో సోమవారం వైజ్ఞానిక ప్రదర్శన ను ఆమె ప్రారంభించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంకేతిక రంగాల్లో పరిశోధన ప్రాజెక్టులను రూపొందించడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ముఖ్య వేదికలుగా నిలుస్తున్నాయన్నారు, పాఠశాలలో విద్యార్థుల విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలను ప్రదర్శించిన తీరుజల్లు ఎంత ఆకట్టుకున్నాయని వివరించారు, ఉపాధ్యాయులు ఇలాంటి ప్రదర్శనలను గుర్తించి ఉత్సాహం ఉన్న వారిని ప్రోత్సహించడానికి వెలుగులోకి తీసుకురావాలని సూచించారు, వైజ్ఞానిక ప్రదర్శన తిలకించిన ఆమె వివిధ రకాల ప్రదర్శన ప్రదర్శించిన వారిని అభినందించారు, ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసిపి నరసయ్య ఆర్ఐ కామరాజు ప్రిన్సిపాల్ శ్రీనివాసరాజు పోలీస్ అధికారుల సిబ్బంది అధ్యాపక బృందం పాల్గొన్నారు,

## కటకటాల్లో ఖమ్మం నగరచిట్ ఫండ్ డైరెక్టర్లు

**క్రైమ్ ఖమ్మం మార్చి 10 ప్రభాతవార్త :**

ఖమ్మం నగరంలో గత కొంతకాలంగా ప్రైవేట్ చిట్ పందు యజమానుల ఆగడాలు మితిమీరాయి, ముందుగా వినియోగాలను నమ్మించి చిట్ఫండ్లో చేర్చుకోవడం జరుగుతుంది, ఆ తర్వాత మొహం చాటేస్తూ బాధితులని మోసగిస్తున్నారు, తాజాగా సోమవారం ఓ ప్రైవేట్ చిట్ ఫండ్ డైరెక్టర్లను పోలీసులు అదుపులో తీసుకొని అరెస్ట్ చేయడంతో కటకటాల పాలయ్యారు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ బొమ్మెర బాలకృష్ణ కథనం ప్రకారం వివరాలు లిలా ఉన్నాయి, మరిపెడ బంగ్లా కు చెందిన బి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదులు పురస్కరించుకొని 42 మంది చిట్టి బాధితులకు రెండు కోట్ల 17 లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉంది, బాధితులు చిట్ఫండ్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి తప్పించుకుని తిరుగుతున్నారు, పోలీసులకు అందిన సమాచారం మేరకు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వీడియోస్ కాలనీలో ఉన్న ఎస్ కరుణాకర్, ఎం ఉమామహేశ్వరరావులను చాకచక్యంగా పట్టుకున్నారు, చిట్టీలు కట్టి వారికి చెల్లించాల్సిన పైకం చెల్లించకుండా మొఖం చాటేసి తిరుగుతున్న వారు ఎట్టకేలకు పోలీసులకు చిక్కారు. ఈ మేరకు వారిని పోలీస్ స్టేషన్ తరలించి అరెస్టు అనంతరం కోర్టులో ఆధారపరచడంతో రిమాండ్ కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు

# గాంధీజీ విగ్రహానికి ఘోరం అవమానం

**- కాళ్ళు విరిచి మూలకు విసిరేసిన దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల డిమాండ్**

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 10:**

అశ్వాపురం మండల పరిధిలోని మొండికుంట లో జాతిపిత గాంధీజీ కి ఘోర అవమానం జరిగింది.గడిచిన జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి,మిఠాయి లు పంచుకొని జాతీయ నేతను స్మరించుకొన్నారు. అప్పటి వరకు గాంధీజీ విగ్రహం కళ కళ లాడుతూ ఉంది. గాంధీ విగ్రహం ఉన్న ప్రక్కన ప్రాంతం లో నూతనంగా రామాలయం నిర్మించి ప్రహరీ గోడ కట్టారు.అప్పటి వరకు బాగానే ఉన్న గాంధీజీ విగ్రహం రామాలయం గుడి ప్రారంభోత్సవం ముందు అదృశ్యమైంది అని గుర్తు తెలియని వ్యక్తులు గాంధీజీ విగ్రహం కాళ్ళు విరిచేసి దూరంగా పడేసారని,నిత్యం హేరామ్ అంటూ రాముణ్ణి స్మరిస్తూ శ్రీ





రాముని వలె సత్య మార్గాన్ని అనుసరించి భారత దేశానికి స్వతంత్రం తీసుకురావడం లో జాతిని ఏకం చేసి అలుపెరుగని పోరాటం చేసి జాతిపిత గా గుర్తించబడ్డ మహాత్మాగాంధీ విగ్రహం ఎక్కడ ఉన్న,ఎవరు ప్రతిష్టించిన అది జాతి సొత్తు అవుతుంది అని జాతీయ పతకాన్ని, స్వాతంత్ర యోధులను, జాతీయ నాయకులను అవమానిస్తే అది తీవ్ర నేరంగా పరిగణించి ఇట్టి విషయం తెలిసి చేసిన, తెలియక చేసిన క్షమించరాణి నేరం కాబట్టి జాతి నేతలను అవమానించిన,దేశ భక్తుల మనోభావాలు దెబ్బ తీసిన వ్యక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.




# ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి నిధులు మంజూరుపట్ల హర్షం

**- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 10 :**



పినపాక నియోజకవర్గంలో యంగ్ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం రూ.200కోట్ల నిధులు మంజూరుచేయడం పట్ల పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రముఖ్యమంత్రి ప్రత్యేకంగా పినపాక నియోజకవర్గంలో యంగ్ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి నిధులు మంజూరుచేయడం ఎంతో సంతోషంగా ఉందని, పనులు త్వరగా ప్రారంభమై పూర్తైయ్యేలా కృషిచేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పినపాక నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, శివసైదులు, సౌజన్య, కూచిపూడి బాబు, సతీష్, మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు కష్టం బుగ్గిపాలు

**- మిర్చి రాసిపై నిప్పు పెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు**

**పినపాక ప్రభాత వార్త, మార్చి 10:**

మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పొనగంటి పురుషోత్తం అనే రైతుకు చెందిన కల్లంలో గల మిర్చి పంటపై గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పంట పూర్తిగా కాలిపోయింది. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన పోనగంటి పురుపోత్తం అనే రైతు ఆరు ఎకరాల పొలం కౌలుకు తీసుకొని మిర్చి వేసి ఆరుగాలం కష్టపడి పండించిన పంట కల్లంలో ఆరబెట్టుకొని రాసి పోయేగా గుర్తుతెలియని దుండగులు ఆదివారం అర్ధరాత్రి సమయంలో మిర్చి రాసిపై నిప్పంటించారు. విషయం తెలుసుకు న్న స్థానికులు రైతుకు సమాచారం అందించగా అప్పటికే మంటలు రాసిని పూర్తిగా చుట్టుముట్టాయి. ఫైర్ ఇంజన్ సమాచారం అందించగా సిబ్బంది సమయానికి వచ్చినప్పటికీ అప్పటికే పంట కాలిపోయింది. అప్పులు తెచ్చి, కౌలుకు తీసుకోని ఆరుగాలం కష్టపడి పంట పండించుకోని పంటను అమ్ముకునే సమయంలో గుర్తు తెలియని దుండగుల చేతిలో తమ పంట పూర్తిగా కాలిపోయిందని రైతు కుటుంబసభ్యులు కన్నీంటి పర్యంత అయ్యారు. విషయం తెలుసుకున్న స్థానిక ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు,సబ్ ఇన్స్పెక్టర్





రాజకుమార్ ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.సుమారు 11 లక్షల రూపాయల రైతు కష్టాన్ని బుగ్గిపాలు చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని తోటి రైతులు, గ్రామస్తులు పోలీసులను కోరారు .

# ఇళ్లు లేని పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**పినపాక ప్రభాత వార్త, మార్చి 10:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని నియోజకవర్గం అన్నారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రారంభోత్స వ కార్యక్రమన్ని ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి ఉండటానికి కనీస నివాసాన్ని కల్పించే లక్ష్యంగా అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును అందిస్తుందని అన్నారు.పది సవత్సరాలు అధికారం లో ఉన్న గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం అమలులో పూర్తిగా విఫలమైందన్నారు.కానీ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పేదలను గుర్తించి అర్హులైన వారికి పారదర్శకంగా సొంత ఇంటి స్థలలోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తుందన్నారు. దశలవారీగా పేదలందరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామన్నారు. పేదలకు కనీస అవసరలైన కూడు,గూడు,విద్యా వైద్యం,ఉపాధి కల్పించి వారిని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని లూటీ చేసిందన్నారు. ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న పేదలకు అందించే సంక్షేమ పథకాల అమలులో రాజీ పడమని అయన అన్నారు. కార్యక్రమంలో మండల తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపిడిఓ సునీల్ కుమార్,ఎంపిఓ వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మణుగూరు ఓసీ విస్తరణలో భూములు కోల్పోయే రైతులకు న్యాయంచేయాలి

**- మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ కన్వీనర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 10 :**




మణుగూరు ఓపెన్‌కాస్ట్ విస్తరణలో భాగంగా మండలంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ కన్వీనర్లు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్‌లు అన్నారు. సోమవారం స్థానిక బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మణుగూరు, తిర్లాపురం, రామానుజవరం రెవెన్యూ గ్రామాల పరిధిలో రెండు పంటలు పండే వ్యవసాయ భూములను గిరిజన, గిరిజనేతర రైతులు మణుగూరుఓసీ విస్తరణలో కోల్పోతున్నారని వారికి 2013 భూసేకరణ చట్టం ప్రకారం మెరుగైన నష్టపరిహారం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, పర్మినెంట్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఒక ఎకరానికి రూ.40లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, ఎంజాయ్‌మెంట్ సర్వేలో ఉన్న ప్రతిఒక్కరికి నష్టపరిహారం ఇప్పించాలన్నారు. రాష్ట్రప్రభుత్వం, సింగరేణి సంస్థ యాజమాన్యం కుల, మత విభేదాలు లేకుండా భూనిర్వాసితులకు న్యాయం చేయాలన్నారు. భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం జరగని పక్షంలో మణుగూరుఓసీ విస్తరణను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు ఆవుల నర్సింహారావు, అక్కి నర్సింహారావు, బద్దం శ్రీనివాస్, జక్కం రంజిత్‌కుమార్, వేర్పుల సురేష్, గుర్రం సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా సర్వేలైన్స్

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 10 :**



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని వలస ఆదివాసీ గిరిజనగ్రామం రేగులగండిలో మలేరియా సర్వేలైన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గృహాన్ని సందర్శించి జ్వరపీడితుల నుంచి రక్తనమూనాలు సేకరించి మందులు అందజేశారు. అనంతరం పిల్లలకు వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించి, నీటినిల్వలు లేకుండా చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఎస్ అరుణ్‌బాబు, రాంప్రసాద్, కృష్ణ, లక్ష్మి, శారద తదితరులు పాల్గొన్నారు.

# అడవిపంది దాడిలో వ్యక్తికి తీవ్రగాయాలు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 10 :**



మణుగూరు మండలం బుగ్గ గ్రామంలో సోమవారం తునికిపండ్లు సేకరిస్తున్న కొమరం సూరిబాబుపై అడవిపంది దాడిచేసింది. ఈదాడిలో సూరిబాబుకు తీవ్రగాయాలు కావడంతో వెంటనే మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

# ఇల్లెందు వార్త
ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## విద్య, వైద్యానికి ప్రాముఖ్యత..
**- ప్రతి హామీని నెరవేర్చుతాం: ఎమ్మెల్యే కోరం**

ఇల్లందు, మార్చి 10, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నది అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు రూ. 200 కోట్లను ప్రభుత్వం కేటాయించిందన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వం గురుకులాల పేరుతో పక్కా భవనాలు నిర్మించకుండా చేయడం వల్ల, ఇల్లెందుకు వచ్చిన బీసీ గురుకులం కారేపల్లి తరలిపోయిందన్నారు. అంతేకాకుండా గురుకులాలకు పక్కా భవనాలతో పాటు మరుగుదొడ్లు, డైనింగ్ హాల్ వంటి సౌకర్యాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులు ఇబ్బందులకు గురి కావద్దనే లక్ష్యంతో పక్కా భవనాలను నిర్మిస్తామన్నారు. ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలను 100 పడకలుగా మార్చి నూతన భవన నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 37 కోట్లు, ఐటిఐ భవన నిర్మాణం కోసం రూ. 11.50 కోట్లను కేటాయించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో మోసపు మాటలు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేరవేయటమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు ఉపయోగపడే ఒక్క రైతుబంధు మినహా, ఎలాంటి పథకము ప్రజల దరి చేరలేదన్నారు. టేకులపల్లి, ముత్యాలంపాడు గ్రామాలలో 10 సబ్ స్టేషన్ల కోసం రూ.3 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లో 6 నుంచి డిగ్రీ వరకు 2500 విద్యార్థులు



చదువుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. నూతన ఐటిఐ కళాశాలలో పలు రకాల కోర్సులలో సుమారుగా 200 సీట్లను కేటాయించడం జరిగిందన్నారు. కార్పొరేట్ విద్యుత్ దీటుగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లో విద్యను అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి నీరు అందిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం రూ.7.18 లక్షల కోట్ల అప్పులు చేయడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం వాటికి వడ్డీలు చెల్లిస్తూ ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను కొనసాగించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలనను అందిస్తున్న ప్రభుత్వానికి చేయూతనివ్వాలని కోరారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, హరిహర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందె సదానందం, మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ డానియల్, పులి సైదులు, మండల రాము, మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, జె. వెంకటేశ్వర్లు, పడిదల నవీన్ కుమార్, పింగళి నరేష్, జాఫర్, సుదర్శన్ కోరి, పెద్దినేని హరినాథ్ బాబు, ఉల్లింగ సతీష్, పత్తి స్వప్న, కల్తి పద్మ, చీమల నాగరత్నమ్మ, పాయం స్వాతి, ఎల్లయ్య, ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, ఎట్టి హరికృష్ణ, గిన్నారపు రవి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ హయంలోనే అభివృద్ధి: ఎమ్మెల్యే కోరం

ఇల్లందు, మార్చి 10, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే ప్రజలకు అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మండలంలోని పలు పంచాయతీలలో సోమవారం రూ.1.25 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొజ్జాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని మోదులగూడెంలో అంతర్గత సీసీ రహదారుల నిర్మాణానికి రూ. 15 లక్షలు, రాగబోయిన గూడెం పంచాయతీ పరిధిలో అంతర్గత సీసీ రహదారుల నిర్మాణం కోసం రూ. 20 లక్షలు, ఇందిరా నగర్ పంచాయతీ పరిధిలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్, హిందూ స్మశాన వాటిక నుంచి సత్యనారాయణపురం వరకు మెటల్ రోడ్డుకు రూ.38 లక్షలతో శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. మామిడి గుండాల గ్రామపంచాయతీ పరిధిలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ. 19 లక్షలు, చల్ల సముద్రం పంచాయతీ పరిధిలో అంతర్గత సిసి రహదారుల నిర్మాణం కోసం రూ.10 లక్షలు, ఒడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో సిసి రోడ్ల నిర్మాణం కోసం రూ. 25 లక్షలతో శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, ఎంపీడీఓ ధన్ సింగ్, ఎంపీఓ చిరంజీవి, పిఏసిఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, మాజీ ఎంపీటీసీలు పూనెం సురేందర్, పాయం కృష్ణ ప్రసాద్, నాయకులు తాటి బిక్షం, మూతి కృష్ణ, తాటి రాంబాబు, మాజీ సర్పంచులు పాయం స్వాతి, కల్తీ పద్మ, పాయం లలిత, కున్సోత్ రాము, తాటి చుక్కమ్మ, చాట్ల భాగ్యమ్మ, మండల అధ్యక్షుడు పులి సైదులు, యువజన నాయకులు ఆరేం కిరణ్, కాకాటి భార్గవ్, బండి ఆనంద్, ఆముదాల ప్రసాద్, శివ, సప్పిడి ప్రవీణ్, ఆఫ్రిత్, ఎట్టి హరికృష్ణ, మంచాల సురేష్ తదితరులు ఉన్నారు.

## ముత్తారపుకట్ట పాఠశాలకు టీవీ వితరణ

ఇల్లందు టౌన్, మార్చి 10 ప్రభాతవార్త:



మండలంలోని ముత్తారపుకట్ట గ్రామానికి చెందిన సూర్యపాక సుజాత తన భర్త దివంగత సువర్ణపాక భాస్కర్ జ్ఞాపకార్థం సోమవారం ముత్తారపుకట్ట పాఠశాలకు టీవీని బహుకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి గ్రామానికి, పాఠశాలకు పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కబ్బాకుల రవి, ఉపాధ్యాయుడు ఆరెం రవి, గ్రామస్తులు కిన్నెర నర్సయ్య, బుచ్చి రాములు, అంజమ్మ తదితరులు ఉన్నారు.

## పద్మశాలి కులస్తులకు ధన్యవాదాలు

ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:



ఆదివారం అఖిలభారత 17వ మహాసభ మరియు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం 8వ మహాసభ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ హైదరాబాద్ లో ఘనంగా జరిగిందని నాయకులు తెలిపారు. ఈ మహాసభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం, మరియు పట్టణం నుండి పద్మశాలి కులబాంధవులు అధిక సంఖ్యలో హాజరైయ్యారన్నారు. సభకు హాజరై జయప్రదం చేసిన కుల భాంధవులకు పట్టణ పద్మశాలి సంఘం ఇల్లందు తరుపున ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేశారు. అలాగే వివిధ రాష్ట్రాల నుండి హాజరైన కుల భాంధవులకు ధన్యవాదాలు తెలిపారు. మునుముందు పద్మశాలి సంఘం అధ్వర్యంలో నిర్వహించే అన్ని కార్యక్రమాలకు మీ చేయూత, అండదండలు ఉండాలని కోరారు.

## మార్చి 11న రాయల వర్ధంతిని జయప్రదం చేయండి



ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:

ఖమ్మంలో జరిగే సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి, ప్రతిఘటనోద్యమ సారధి అమరజీవి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న)9వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని నాయకులు కోరారు. సోమవారం ఇల్లెందు మండలం ఎల్లాపురం లో అరుణోదయ కళాకారులతో నిర్వహించిన సమావేశంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, అరుణోదయ రాష్ట్ర నాయకులు జోగా కాంతారావు,జిల్లా నాయకులు చంద్రకళ,కల్తి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వలస ఆదివాసీ గ్రామాల్లో మౌళికవసతులు కల్పించాలి
**- భద్రాచలం ఐటీడీఏ పీవోకు ఐఎఫ్టీయూ నాయకుల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 10 :

మణుగూరు మండలంలోని సర్వాయిగుంపు, పెద్దిపల్లి వలస ఆదివాసీ గ్రామాల్లో మౌళికవసతులు కల్పించాలని కోరుతూ ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో సోమవారం భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ నాయకులు ఎస్డీ నాసర్‌పాషా, పీవోడబ్ల్యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి సున్నం భూలక్ష్మి, చుక్కయ్య, రాంబాబు, కృపారాణి, కమలమ్మ, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఆసుపత్రి నిర్మాణానికి స్థల పరిశీలన

ఇల్లందు, మార్చి 10, ప్రభాతవార్త:



పట్టణంలోని జెకె కాలనీలో 100 పడకలతో నిర్మించనున్న ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ స్థలాన్ని సోమవారం కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎమ్మెల్యే కోరం కనకయ్య పరిశీలించారు. అదేవిధంగా నూతనంగా నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఐటిఐ కళాశాల నూతన భవనాల నిర్మాణం కోసం స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం రూ.200 కోట్లు,100 పడకల వైద్యశాలకు రూ.37.50 కోట్లు, ఐటిఐ కళాశాల కోసం రూ.11.52 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం సింగరేణి జియం విసం కృష్ణయ్య, తహసీల్దార్ కోట రవికుమార్ లతో కలెక్టర్, ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లె ప్రకృతి వనం పై నిరక్ష్యం

## నీరు లేక ఎండిపోయిన మొక్కలు

## 8 లక్షల రూపాయలు వృధా

కారేపల్లి మార్చ్ 10 ప్రభాతవార్త

ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం పల్లెలు, పట్టణాల్లో ప్రకృతి వనాలు ఏర్పాటు చేసింది. కానీ ఎవరూ పట్టించుకోకపోవడంతో వీటి పరిస్థితి



అధ్వానంగా మారింది. సరైన నిర్వహణ, అధికారుల పర్యవేక్షణ లేక మొక్కలు ఎండిపోతున్నయ్. పచ్చదనమేమోగానీ ప్రకృతి వనాలు ఉన్న ప్రాంతాలు బీడు భూమిని తలపిస్తున్నాయి. మొక్కలు దెబ్బతినకుండా కంచెలు, బోర్డులు ఏర్పాటు చేశారే తప్ప ఆ మొక్కలను బతికించుకునేందుకు నీళ్ల మాత్రం పోయడం లేదు.పల్లె ప్రకృతి వనం కు లక్షలు వెచ్చించి, మొక్కలు నాటి మొక్కల సంరక్షణ బాధ్యతను విస్మరించారు. అటు రాజుల సొమ్ము రాళ్లపాలు అనే చందంగా, ప్రజల సొమ్మును గంగపాలు విమర్శలు వస్తున్నాయి పంచాయతీ నిరక్ష్ ్యం వల్ల ఇలా జరుగుతుందని గ్రామస్తులు వాపోతున్నారు దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీ పరిధిలో డోలమైట్ మైన్ సమీపం లో పది ఎకరాల్లో సుమారు 30 వేలకు పైగా మొక్కలు నాటారు. .ఉపాధి హామీ



నిధుల తో పల్లె ప్రకృతి వనానికి రూ.8లక్షల నిధులు మంజూరు చేశారు. ప్రారంభంలో నలుగురు వాచర్లను నియమించి సుమారు మూడు లక్షల రూపాయలకు పైగా వేతనాలు చెల్లించారు. అయితే ఇటీవల వర్షాకాలం ముగిసే వరకు ఆకుపచ్చగా కళలాడుతున్న చెట్లు నేడు నీరు లేక ఎండిపోతున్నాయి. గతంలో మొక్కలకు నీరు అందించే క్రమంలో ప్రకృతి వనానికి సమీప భావి నుండి సుమారు రెండు లక్షల



రూపాయలతో ప్రత్యేకంగా పైపులైను విద్యుత్ మోటారు ఏర్పాటు చేశారు అయితే ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. నేడు పచ్చగా ఉండాల్సిన చెట్లు ఎండిపోయి విలవిలాలు ఆడుతున్నాయి. నీటి సంరక్షణ పూర్తిగా లేక అనేక చెట్లు ఎండిపోయాయి. ప్రస్తుతం ప్రకృతి వనంలో కేవలం సుమారు ఆరువేల మొక్కలు మాత్రమే ఉండగా మిగతావి వేరే లక్షలు పెట్టి ఏర్పాటు చేసినప్పటికీ నిర్వహణ గాలికొదిలేయడంతో నిధులు వృథా అయ్యాయి. అదేవిధంగా మండల పరిధిలోనికొన్నిచోట్ల పల్లె ప్రకృతి వనాల చుట్టూ కంచె ఏర్పాటు చేయకపోవడంతో పశువులు సంచరించి నాటిన మొక్కలను తినేశాయి. వనాల నిర్వహణకు ప్రత్యేక నిధులు కూడా విడుదల చేయలేదు. అటు పంచాయతీల్లో నిధుల కొరత కారణంగా వనాలు నిర్వహణ భారంగా మారి పట్టించుకోకపోవడంతో పడావుగా మిగిలిపోయే పరిస్థితికి వచ్చాయి. అధికారులు ఇప్పటికైనా మేలుకొని పల్లె ప్రకృతి వనాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటే బాగుంటుందనేది స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని సమస్యలే

## మౌలిక వసతులు కరువు

## మరమ్మత్తుల కోసం నిరీక్ష

## కాంపౌండ్ వాల్ లేక

## చిన్నారుల అగచాటు

కారేపల్లి మార్చి 10 ప్రభాతవార్త

చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించడంతోపాటుగర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించే అంగన్వాడీ కేంద్రాలు సమస్యలతోసతమతమవుతున్నాయి. అరకొర వసతులతో కేంద్రాలకు వచ్చే పిల్లలు నిత్యం ఇబ్బంది పడాల్సిన దుస్థితి నెలకొంది. సంబంధిత



అధికారులు ప్రభుత్వానికి మరమ్మతులు చేయాల్సిన కేంద్రాల వివరాలను పంపిన నేటి వరకు నిధులు మంజూరు కాకపోవడం పలు కేంద్రాల్లో మునుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది కనీస మోలిక సదుపాయాలైన తాగునీరు, మరుగుదొడ్లు లేకపోవడం వల్ల అంగన్వాడి సిబ్బందితోపాటు, అక్కడికి వచ్చిన గర్భిణులు, బాలింతలు, పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. కొన్నిచోట్ల తాగునీటిని కూడా పిల్లలు ఇంటి



నుంచి తెచ్చుకునే పరిస్థితి నెలకొంది. చిన్నారులు గాలి, వెలుతురు లేని ఇరుకై న గదుల్లోనే చదువు కొనసాగించాల్సి వస్తుంది. చిన్నారుల ఆట, పాటలకు సరైన వసతులు లేవు. సింగరేణి మండలంలో 132 అంగన్వాడీ కేంద్రాలలో 66 కేంద్రాలకు సొంత బిల్డింగులు ఉండగా వాటిలో 24 కేంద్రాలు బాగానే ఉన్నా 33 కేంద్రాలకు మరమ్మత్తుల కోసం అధికారులకు నివేదిక అందజేశారు 27 అంగన్వాడి కేంద్రాల్లో అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. కాగా 66 అంగన్వాడీ కేంద్రాలలో 44 కేంద్రాలకు విద్యుత్ సరఫరా ఏర్పాటు చేశారు మిగతా 22 కేంద్రాలకు విద్యుత్ సరఫరా చేయాల్సి ఉంది మండల పరిధిలోని తులసియా తండా కేంద్రంలో కాంపౌండ్ వాల్ లేకపోవడంతో పాటు బోర్ పనిచేయకపోవడం వల్ల త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందిపేరుపల్లి అంగన్వాడి కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేకపోవడంతో పాటు మంచినీటి సరఫరా సక్రమంగా జరగకపోవడం చిన్నారుల సంరక్షణకు ఇబ్బందికరంగా మారింది ఇకపోతే పేరుపల్లి అంగన్వాడీ కేంద్రం వద్ద టాయిలెట్స్ లేక ఇబ్బందుల పాలవుతున్నారు అదేవిధంగా




మోకాళ్ళ వారి గుంపు అంగన్వాడి కేంద్రంకు వర్షాకాలంలో బిల్డింగు గోడకు వర్షపు నీరు నిమ్ము వేయడంతో ఇబ్బందికరంగా మారిందిసొంత భవనాలు ఉన్నా.. చాలా కేంద్రాల్లో కరెంటు సౌకర్యం లేదు. కరెంటు ఉన్న చోట ఫ్యాన్లు లేక ఎండ వేడిమికి చిన్నారులు . తల్లడిల్లి పోతున్నారు అద్దె భవనాలు, ఇరుకై న గదులు, వెలుతురు లేని చీకటి గదుల్లో చిన్నారులు సతమతమవుతున్నారు. కరెంటు, ఫ్యాన్లు లేని పరిస్థితుల్లో ఆరేళ్లలోపు చిన్నారులు అవస్థలు వర్ణణాతీతం. కొన్ని అంగన్వాడీ కేంద్రాలను ఒకే గదిలో నిర్వహిస్తూ.. అక్కడే వంట చేస్తుండటంతో గదుల్లో వేడి మరింత పెరుగుతోంది. అలాగే మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాలకు మరమ్మత్తుల కోసం జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చిన ఇప్పటివరకు ఎలాంటి నిధులు విడుదల కాకపోవడం ప్రధాన సమస్యగా మారింది వీటికి సంబంధించి సిడిపిఓ దయామని వివరణ అడగ్గా పలు అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తులకు సంబంధించి మోలిక సదుపాయాలకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

## యువత స్వయం ఉపాధితో ఆర్ధికంగా ఎదగాలి

నేలకొండపల్లి, మార్చి 10 ప్రభాతవార్తః

యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. సోమవారం తిరుమలాపురంతండా నందు మరికంటి వీరబాబు, జిడుగు ఉపేందర్‌కు గల శ్రీరాజరాజేశ్వరి టెంట్‌హస్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ డైరక్టర్, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు మరికంటి రేణుబాబు, కుక్కల సామేలు, పెద్దపాక వెంకటేశ్వర్లు, కమదన ప్రవీణ్, భూక్య వెంకటేశ్వర్లు, పగిడికత్తుల రాంబాబు, భాణోత్ పార్వతిశంకర్, కనకబండి కనకరాజు, మండల సిపిఐ నాయకుడు కనకబండి సీతారాములు పాల్గొన్నారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## గురుదక్షిణ ఫౌండేషన్‌కి కుట్టుమిషన్ వితరణ



వైరా, ఫిబ్రవరి10,ప్రభాతవార్త:

వైరా లయన్స్‌క్లబ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ సంయుక్త ఆధ్వరనయంలో గురుదక్షిణ ఫౌండేషన్ శిక్షణ పొందిన మహిళలకు క్లబ్‌లు ఆధ్వర్యంలో సోమవారం నాలుగు కుట్టుమిషన్‌లను అందించారు. ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ గురుదక్షిణ ఫౌండేషన్‌లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్, శిక్షణ పొందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు రూ.200కోట్లు మంజూరు

వైరా, ఫిబ్రవరి10,ప్రభాతవార్త:

నియోజకవర్గానికి రూ.200కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి మంజూరైన రూ.200కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ విలేకరుల సమావేశంలో తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడి కల సహకారం చేయాలని ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించాలని, బృహత్కర కార్యక్రమాన్ని తీసుకొని ముందుకు సాగుతుందని గత రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లను



అప్పులపాటు చేసే గతంలో మొదలుపెట్టిన పనులు పూర్తి చేయలేక వారిని అప్పులపాలు చేసి సెక్రటరియేట్ చుట్టూ తిరుగుతూ వారు బాధను వెళ్లబెట్టుకుంటున్నారని తెలిపారు. ఈ పాపం గత ప్రభుత్వానిది కాదా అని నిలదీశారు. జిల్లాలో ఎమ్మెల్సీగా కొనసాగుతున్న జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న తాతా మధు సోయలేని మాటలు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేసిన తప్పులను కపినప పుచ్చుకుంటూ ప్రజలకు మాయమాటలు చెబుతున్నారని గత ప్రభుత్వం చేసిన అరాచకాలను మేము ప్రతిఒక్కటి ప్రజలకు వివరిసూనత ఉంటాం. మీరు ఎన్ని మాటలు చెప్పినా ప్రజలు మిమ్మల్ని విశ్వసించడానికి సిద్ధంగా లేరని తాతా మధును హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీతారామ ప్రాజెక్టని రీఓపెన్ చేసి గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌కు అందించిన ఘనత కాంగ్రేస్ ప్రభుత్వానిది అని ఈరోజు నీళ్ళు అందించడం ద్వారా రైతులు ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రేస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, మాజీ మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రేస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, బిడికె.రత్నం, మచ్చా బుజ్జి, పల్లపు కొండలు, మచ్చా రామారావు, వీరంశెట్టి సీతారాములు, జవ్వాజి నాగరాజు, శీలం చంద్రశేఖర్‌రెడ్డి, కోసనూరి శ్రీనివాసరావు, శీలం సురేందర్‌రెడినడ, గద్దె మల్లికార్జున్, మల్లు రామకృష్ణ, నర్వనేని అశోక్, నాగనబోయిన కృష్ణ, రాయల పుల్లారావు, జయరాజు, పుల్లంరాజు, పణితి సురేష్, గుగులోతు భీముడు, ధరావత్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా...

**- పదిమందికి గాయాలు**

**- హాస్పటల్లో చికిత్స పొందుతున్న బాధితులు**

**- బాధితులని పరామర్శించిన డాక్టర్ మట్ట**

*సత్తుపల్లి మార్చి 10 ప్రభాతవార్త :*

జాతీయ ఉపాధి హామీ పథకం కిందకూలి పని చేసుకునే వారు రోజు లాగానే సోమవారం ఆటో పై పనిప్రదేశం వద్దకు వెళుతుండగా సత్తుపల్లి పట్టణంలోని తామరచెరువు సమీపంలో ఆటో బోల్తా పడటంతో దాంట్లో ఉన్న పదిమందికి గాయాలైన సంఘటన సోమవారం ఉదయం జరిగింది. బాధితుల వివరాలు ప్రకారం మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన కూలీలు పదిమంది పట్టణంలోని తామర చెరువు వద్ద ఉపాధి హామీ పనులు కోసం వస్తుండగా చెరువు వద్ద కు రాగానే డ్రైవర్ వేగంగా కట్టపైకి ఎక్కించడంతో ఎనక బరువు అవటంతో ఆటో బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న కాకర్లపల్లి చెందిన కొంగల పుల్లమ్మ పోలా బూసమ్మ కనకం నాగమ్మ కొలికి పోగు లక్ష్మీకాంతం హెచ్ వరలక్ష్మి కొలికి పోగు సూరమ్మ



కొలికి పోగు ముత్తమ్మ హెచ్ నాగ గలక్ష్మి నడ్డి కుమారి లకు గాయాలవుగా సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. ప్రాణాప్రాయం నుంచి తప్పించుకోగా ఎవరికి పెద్దగా ప్రమాదం జరగపోయినప్పటికీ కొంగర పుల్లమ్మ అనే వ్యక్తికి కాల్ ఇరగటంతో ఈమెను ప్రైవేటు వైద్యశాలకు పంపించి వివిధ పరీక్షలు చేసి చికిత్స నిర్వహిస్తున్నారు. ఆటో బోల్తా పడిన సంఘటనలో దెబ్బలు తగిలి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కాకర్లపల్లికి చెందిన కూలీలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద విజయ్ కుమార్ పరిశీలించి మెరుగైన వైద్య సహాయం అందించాలని హాస్పటల్ సూపరిడెంట్ వెంకటేశ్వర్లు డాక్టర్ బి సురేష్ నారాయణ లను దయానందు కోరారు. గాయాలైన కూలీ లను ధైర్యంగా ఉండండి అవసరం అయితే మీకు సహాయ సహకారాలు అందించడానికి తాము ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని డాక్టర్ దయానంద్ వారికి హామీ ఇచ్చారు.

## వైరల్ ఫీవర్‌తో వ్యక్తి మృతి

*పెనుబల్లి, మార్చి 10, ప్రభాతవార్త*



వైరల్ ఫీవర్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం పెనుబల్లి మండలంలో చోటు చేసుకుంది. ఎడ్ల బంజర్ గ్రామానికి చెందిన బన్నే శ్రీనివాసరావు (35) రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతూ ఆదివారం జ్వరం ఎక్కువ కావడంతో ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో సోమవారం తెల్లవారుఝామున చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉండగా వ్యవసాయం జీవనాధారంగా బతుకుతున్న ఆ కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోవడంతో వారికి ఆధారం లేకుండా పోయిందని కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



*అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 10:*

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం కొరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 55 నియోజకవర్గాల్లో దాదాపు 11,000 వేల కోట్ల రూపాయలు కేటాయించినందుకు గాను అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి భిక్షమయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా బిక్షమయ్య మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం లో భాగంగా ప్రభుత్వం చెపట్టిన కార్యక్రమం లో పినపాక నియోజకవర్గం ను ఎంపిక చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి, మంత్రులకు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, మాజీ సర్పంచ్ బట్టా సత్యనారాయణ, బీసీ సెల్ అధ్యక్షులు బచ్చు వెంకటరమణ, యస్సి సెల్ అధ్యక్షులు మచ్చ నరసింహారావు, ఎన్ ఎస్ యూ ఐ అశ్వాపురం మండల అధ్యక్షులు హర్ష నాయక్, చామకుర వెంకన్న, బారాజు సంపత్, మట్టా వీరభద్రరెడ్డి, బేతం బాబు, వెంకట నర్సయ్య, షారుక్ పాషా, కోలా శశి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వాలంబన సాధించాలి

**- డిప్యూటీ తాసిల్దార్ ప్రసన్న**

*చంద్రుగొండ ప్రభాతవార్త :*



నేటి సమాజంలో మహిళలు స్వాలంబన సాధించాల్సిన అవసరం ఉందని డిప్యూటీ తాసిల్దార్ ప్రసన్న అన్నారు మండల కేంద్రంలో చంద్రుగొండ లో ప్రతిభ ప్రైవేట్ విద్యాలయంలో సజ్జన సమాజం ఆధ్వర్యంలో సోమవారం మహిళ దినోత్సవ ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలపై జరుగుతున్న ఘటనలు సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేసినారు మంచి చెడులను పిల్లలకు చిన్ననాటి నుండే వివరించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య అధికారిని డాక్టర్. కనకం తనుజ పాఠశాల కరస్పాండెంట్ ఎండి ఖాజా హుస్సేన్ ప్రిన్సిపల్ పర్వీన్ నాయకులు సారేపల్లి శేఖర్ కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటిల్లో ములుగు జిల్లా క్రీడాకారుల విజయ కేతనం

**ములుగు, మార్చి 10, ప్రభాతవార్త :** ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటిల్లో ములుగు జిల్లా నుంచి క్రీడాకారులు 24 మంది క్రీడాకారులు పాల్గొన్నారు . అందులో కొంతమంది క్రీడాకారులు సైక్లింగ్ పోటిల్లో అత్యంత ప్రతిభకనబర్చి విజయకేతనం ఎగురవేయటం తో పాటు గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్ సాధించి ములుగు జిల్లా కు ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. ఈ సందర్భంగా సోమవారం సైక్లింగ్ అసోసియేషన్ అధ్యర్యంలో ములుగు జిల్లా కేంద్రం లో క్రీడాకారులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులు గా సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ హాజరై క్రీడాకారులకు ఘనంగా సన్మానం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం గా క్రీడాకారులకు సైక్లింగ్ క్రీడల్లో ఉపయోగించే సైకిల్ ను అందించనున్నట్లు బాదం ప్రవీణ్ తెలిపారు.






## వేంసూరు మండలంలో ఇందిరమ్మ మోడ్రన్ ఇళ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

*వేంసూర్, మార్చ్ 10, ప్రభాతవార్త:*



వేంసూరు మండలం చిన్న మల్లెల గ్రామంలో సోమవారం రోజు నాయుకుల గూడెం లో పైలెట్ ప్రాజెక్ట్, మరియు చిన్న మల్లెల గ్రామం లో ఇందిరమ్మ మోడరన్ ఇళ్ల కు శంకుస్థాపన చేసిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పేద ఇంటి కలను నెరవేరుస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ఉప ముఖ్యమంత్రి బట్టి కి, జిల్లా మంత్రివర్యులు తుమ్మల కి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదములు తెలిపిన ఎమ్మెల్యే. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలు అమలు చెయ్యటమే కాకుండా, ఇవ్వని హామీలు నూతన పథకాలను కూడా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అందిస్తున్నందుకు ధన్యవాదములు తెలిపారు. ప్రజలకు అన్ని ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాములు, జ్యోతి, దివ్వ, వెంకట్రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసర్ల చంద్రశేఖర్ రెడ్డి మరియు పుచ్చకాయల సోమిరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.24 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు భూమి పూజచేసిన ఎమ్మెల్యే

**- ఇందిరమ్మ పాలనలో గ్రామాలు అభివృద్ధి: ఎమ్మెల్యే**

*సత్తుపల్లి మార్చి 10 ప్రభాతవార్త :*



ఇందిరమ్మ పాలనలోనే రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని నియోజకవర్గంలో 24 కోట్ల రూపాయ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేశారని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ఏరియా కింద గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం 24 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని మండలంలో సోమవారం కిష్టారం, రామానాగరం, రేగళ్ల పాడు, యాతాలకుంట, చెరుకుపల్లి, గ్రామాల్లో ఎమ్మెల్యే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయటం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దశలవారీగా అమలు చేస్తున్నారని రాష్ట్రంలో ప్రజలు మెచ్చే విధంగా పాలన చేస్తుంటే ప్రతిపక్షాలు అభివృద్ధి పనులు చూసి మింగుడు పడక విమర్శలు చేస్తున్నారని వీటిని మీరందరూ తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ఏరియా కింద మంజూరైన నిధులతో పై గ్రామాల్లో సిసి రోడ్లు సైడ్ డ్రైన్స్ నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. అర్హులైన పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు పంచాయతీరాజ్ డిఇ వెంకటేశ్వరావు ఎస్సై కవిత కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్ల గొల్ల నరసింహారావు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఉడతనేని అప్పారావు నరుకుల్లా అప్పారావు కే ధనంజయ్ ఈశ్వర్ దొడ్డ శ్రీనివాసరావు పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు హాజరైన వారిలో ఉన్నారు.

# శ్రీరాజగోపాలస్వామి వార్షిక ఆధ్యయన సహిత బ్రహ్మోత్సవాలు

*నేలకొండపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:* ఈ నెల 10వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నేలకొండపల్లి లోని శ్రీరాజగోపాలస్వామి దేవాలయం నందు శ్రీస్వామి వారి వార్షిక అధ్యయనోత్సవ సహిత బ్రహోత్సవములు నిర్వహించనున్నట్లు దేవాదాయశాఖ కార్యనిర్వాహణాధికారి కామునిశ్రీకాంత్, ఆలయ అర్చకులు ముదుంబ రామానుజాచార్యులు సోమవారం స్ధానిక విలేకరులకు తెలిపారు. ఈ నెల 10వ తేదీన విష్ణు సహస్రనామ స్తోత్రపారాయణం, దివ్య ప్రబంధ సేవాకాలం, వేద పారాయణములు, నివేదన, తీర్ధప్రసాద వితరణ, 11వ తేదీన నిత్యఆరాధన, సేవాకాలం, వేద. ఇతిహస దివ్యప్రబంధ పారాయణములు, నివేదన, తీర్ధ ప్రసాద వితరణ, 12వ తేదీన నిత్య ఆరాధన, సేవాకాలం, పురాణ స్తోత్ర దివ్యప్రబంధ పారాయణములు, నివేదన, తీర్ధప్రసాద వితరణ, శ్రీవిష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణము, పరమపదోత్సవం



నిర్వహించనున్నట్లు వారు చెప్పారు. 13వ తేదీన సుప్రభాతం, నిత్యఆరాధన, సేవాకాలం, శ్రీవిశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యహవాచనము, రక్షాబంధనము, దీక్షాధారణ, మృత్యుగ్రహణము, అంకురారోహణము, శ్రీస్వామి వారికి అభిషేకము, స్వామి వారికి అలంకరణ, మంగళ నీరాజనము, తీర్ధప్రసాద వినియోగములు, వైనతేయ ప్రతిష్ట యాగశాల ప్రవేశము, ద్వార తోరణము, ధ్వజ కుంభమూర్తి, కుంభ ఆరాధనము, దేవతాహ్వానము, భేరీ పూజ, అగ్ని ఆరాధన, వైనతేయ ఇష్టి (సంతాన ప్రాప్తికి) ధ్వజారోహణము, నివేదన, తీర్ధప్రసాద వితరణ జరుపనున్నట్లు వారు చెప్పారు. అంతేకాక, 14వ తేదీన సుప్రభాతము, నిత్య ఆరాధన, యాగశాల ఆరాధనలు, అగ్ని ఆరాధన, శ్రీసుదర్శన హవనము, పూర్ణాహుతి, నివేదన, బలిహరణము, తీర్ధప్రసాద వితరణ, యాగశాల ఆరాధనలు, అగ్ని ఆరాధన, పూర్ణాహుతి, బలిహరణము, సాయంత్రం 7గంటలకు శ్రీరుక్మిణి, సత్యభామ సమేత శ్రీరాజగోపాల స్వామి తిరుకళ్యాణ మహోత్సవం జరుపనున్నట్లు వారు చెప్పారు. 15వ తేదీన సుప్రభాతము, నిత్య ఆరాధన, యాగశాల ఆరాధనలు, అగ్ని ఆరాధన, మహాపూర్ణాహుతి, చక్ర స్నానము, నివేదన, తీర్ధప్రసాద వితరణ, శ్రీపుష్పయాగము, ద్వాదశ ఆరాధనలు, దేవతోద్వాసనము, సప్తావరణ ములు, ధ్వజ అవరోహణము, నివేదన, వేద ఆశీర్వచనము, ఏకాంతసేవ, తీర్ధప్రసాద వితరణ జరుపనున్నట్లు వారు చెప్పారు. భక్తులు అందరూ శ్రీస్వామి వారి బ్రహ్మోత్సవాలను తిలకించి, సేవించి, శ్రీస్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# ప్రజల దాహోర్తిని తీర్చేందుకు చలివేంద్రం ఉపయోగపడుతుంది

**-పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు**
**డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు వెల్లడి**

*నేలకొండపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:* ప్రస్తుత వేసవికాలంలో ప్రజల దాహోర్తిని తీర్చేందుకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని డిసిఎంఎస్ డైరక్టర్, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు వెల్లడించారు. సిపిఎం పార్టీ సానుభూతిపరురాలు, స్వర్గీయ మాటూరి సుగుణమ్మ జ్ఞాపకార్ధం కుటుంబ సభ్యులు సోమవారం నేలకొండపల్లి నందు ఏర్పాటు చేసిన చలివేంద్రంను డిసిఎంఎస్ డైరక్టర్, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, సిపిఎం పాలేరు డివిజన్



కార్యదర్శి బండి రమేష్‌తో కల్సి ప్రారంభించారు. వివిద గ్రామాల నుంచి మండల కేంద్రమైన నేలకొండపల్లికి వచ్చే ప్రజలకు ఈ చలివేంద్రం ఉపయోగపడుతుందని వారు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు కొత్త రమేష్, మాటూరి శేషగిరిరావు, మాటూరి సుబ్రహ్మణ్యం, శ్రీదేవి, మేళ్ళచెరువు సర్వేశ్వరరావు, సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, షేక్.బషీరుద్దీన్, మండల సిపిఎం నాయకులు కేవి రామిరెడ్డి, సిపిఎం నాయకులు రచ్చ నర్సింహారావు, బెల్లం లక్ష్మి, పగిడికత్తుల నాగేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, మారుతి కొండలరావు, దేగల వెంకటేశ్వరరావు, కూరపాటి ప్రసాదు, దండా సూర్యనారాయణ, ఎడ్ల తిరుపతిరావు, బొడ్డు మధు, బలుసు ప్రమీల, సామాల మల్లిఖార్జున్‌రావు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పై పోరాటానికి సిద్దం కండి

*నేలకొండపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:* గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పై సిపిఎం శ్రేణులు పోరాటానికి సిద్దం కావాలని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం నందు మండల సిపిఎం కమిటి సమావేశం పార్టీ నాయకురాలు బెల్లం లక్ష్మీ అధ్యతన జరిగింది. ఆ సందర్బంగా బండి రమేష్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం లౌకిక, ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యవస్దకు విరుద్దంగా ప్రాచీన మనువాద సిద్దాంతాన్ని ప్రజల పై బలవంతంగా రుద్దేందుకు కుట్ర చేస్తోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. రాష్టంలో కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన



ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. కాంగ్రేస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కోరుతూ ఈ నెల 25వ తేదీన మండల కార్యాలయాల వద్ద సిపిఎం పార్టీ చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని ఆయన చెప్పారు. ఈ నెల 24వ తేదీన అమరజీవి భగత్‌సింగ్ 94వ వర్దంతిని పురస్కించుకుని సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టే క్రొవ్వొత్తుల ర్యాలీలో అధిక సంఖ్యలో సిపిఎం శ్రేణులు, ప్రజలు పాల్గొనాలని ఆయన చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై రానున్న కాలంలో ఉద్యమాలను మరింతగా ఉదృతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, షేక్.బషీరుద్దీన్, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మారుతి కొండలరావు, దేగల వెంకటేశ్వరరావు, ఎడ్ల తిరుపతిరావు, దండా సూర్యనారాయణ, కూరపాటి ప్రసాదు, రాసాల నవీన్, బొడ్డు మధు, బలుసు ప్రమీల, సోషల్ మీడియా కన్వీనర్ బోడపట్ల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా నిలిచి పోయిన రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయిచండి

*నేలకొండపల్లి, మార్చి 10 ప్రభాతవార్త :* భైరవునిపల్లి గ్రామం నుంచి తిరుమలపురం గ్రామ శివారు వరకు జరుగుతున్న బిటి రోడ్డు పనులు అసంపూర్తిగా నిలిపోయాయని, ఆపనులను వెంటనే పూర్తి చేయించాలని భైరవునిపల్లి గ్రామ రైతులు సోమవారం నేలకొండపల్లి లోని మండల తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు ఫిర్యాదు చేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ భైరవునిపల్లి గ్రామం నుంచి తిరుమలపురం గ్రామ శివారు వరకు 3కి.మీ రోడ్డు పనులు మొదలుపెట్టి కంకర పోసి తారు వేయకుండా కాంట్రాక్టర్ జాప్యం చేస్తున్నారని వారు చెప్పారు. రైతుల పంట కాలువలు పూడ్చి రోడ్డు పనులు చేశారని నెలలు గడుస్తున్న అధికారులు కానీ కాంట్రాక్టర్ కానీ రోడ్డు వైపు చూడటం లేదని వారు అన్నారు కంకర వల్ల రోడ్డుపై వెళ్ళే వాహనాల రాకపోకలతో కంకర దుమ్ముతో అవస్థలు పడుతున్నారని వారు చెప్పారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని రోడ్ పనులు, పంట కాలువ పనులను వెంటనే పూర్తి చేయించాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో భైరావునిపల్లి గ్రామ రైతులు కనకబండి సీతారాములు, గండు సైదులు, బాలిన కృష్ణంరాజు, బాలేబోయిన వేంకటేశ్వర్లు, బాలిన పుష్ప పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## వారబందీ విధానాన్ని రద్దు చేసి నిరంతరాయంగా సాగునీరు అందించాలి



*నేలకొండపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:* పాలేరు పాత కాలువ మంగాపురం మేజర్ కాలువ ద్వారా అందించే సాగునీటి సరఫరాలో వారబంధీ విధానాన్ని రద్దు చేసి నిరంతరాయంగా నీటిని అందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సోమవారం నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం నుంచి సిపిఎం, తెలంగాణ రైతు సంఘం నాయకుల బృందం ఎన్ఎస్‌పి కార్యాలయం వరకు ప్రదర్శనగా బయలుదేరి వెళ్ళి ఎన్ఎస్‌పి ఏఈ నరేష్‌కు వినతిపత్రంను అందచేసారు. వారబంధీ విధానంతో ఆయకట్టు చివరి భూములకు నీరందరక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. ఎండిపోతున్న పంటలను ఆదుకోవాలని లేని యెడల పెద్దఎత్తున రైతాంగంను సమీకరించి ఆధోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు రచ్చా నర్సింహారావు, సిపిఎం నాయకులు బెల్లం లక్ష్మీ, పగిడికత్తుల నాగేశ్వరరావు, మారుతి కొండలరావు, దేగల వెంకటేశ్వరరావు, ద ండా సూర్యనారాయణ, ఎడ్ల తిరుపతిరావు, కూరపాటి ప్రసాదు, బలుసు ప్రమీల, రాసాల నవీన్, బొడ్డు మధు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం నిర్మాణానికి రూ.2లక్షలు॥6 విరాళం



*కూసుమంచి, మార్చి 10 (ప్రభాతవార్త) :* గోరీలపాడుతండాలో నిర్మితమవుతున్న రామాలయ కమిటీకి గ్రామానికి చెందిన తేజావత్ మంజ్యానాయక్ కుమారుడు తేజావత్ శంకర్ (ఓఎన్జీసీ) భారీ విరాళం రూ. 200116లు ప్రకటించి సోమవారం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు తానెప్పుడు ముందు ఉండి సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు. తమ గ్రామంలో ప్రారంభానికి సిద్ధమవుతున్న ఆలయానికి సాయం చేయడం సంతోషంగా ఉందని ఆయన కుటుంబ సమేతంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి ఇంత భారీ విరాళం ప్రకటించి అందజేసిన తేజావత్ శంకర్ కుటుంబానికి శ్రీరామ చంద్రమూర్తి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల మాజీ ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, బాసునాయక్, మాజీ సర్పంచ్ చందానాయక్, జీవన్ లాల్, బానోత్ బాలాజీ, తేజావత్ శ్రీను, బానోత్ చందా (టీచర్), రాజ్ కుమార్, జానీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- గ్రీవెన్స్‌డేలో కలెక్టర్ జితేష్ వి పాటిల్**

*కొత్తగూడెం, మార్చి 10 - ప్రభాతవార్త:*



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల గ్రామానికి చెందిన వనపర్తి వీరభద్రం వ్యవసాయం సరిగా కలిసి రావట్లేదని కుటుంబం గడవడం చాలా కష్టంగా ఉన్నదని నాకు 68 సంవత్సరాలు వచ్చాయని వృద్ధాప్య పెన్షన్ ఇప్పించగలరని చేసిన దరఖాస్తును అందించారు. పాల్వంచ శ్రీనగర్ కాలనీ ఐదో వార్డుకు చెందిన ప్రజలు శ్రీనగర్ కాలనీలో ఇంతకుముందు రెండువైపులా సిమెంట్ రోడ్డు వేశారని ఈ రోడ్డుల మధ్య కలవర్టర్ నిర్మించలేదని దీనివలన శ్రీనగర్ కాలనీ విద్యార్థులు స్కూలుకు, కొత్తగూడెం వెళ్లే వాళ్ళు చాలా ఇబ్బందులు పడుతున్నారని మున్సిపాలిటీ ఏఈ గారు వచ్చి కొలతలు వేసుకొని వెళ్లినారని ఇంతవరకు పని మొదలు పెట్టలేదని రెండు సిమెంట్ రోడ్ల మధ్య కల్వర్టరు నిర్మించాల్సిందిగా కోరారు. అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టి పంపు గ్రామంలో నివాసము ఉంటున్న రైతులు సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కింద భూములు పైన తమకు నష్టపరిహారం కింద ప్రభుత్వం ఇచ్చినటువంటి సొమ్మును గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు, బ్యాంక్ సిబ్బంది కలిసి పరాసులైన తమను మాయమాటలు చెప్పి పోడు భూములకు పట్టాలిపిస్తాం, కోడి భూముల్లో బోరు వేయిస్తాం వాటికోసం మీరు బ్యాంకుల్లో సంతకాలు చేయాలని నమ్మబలికి, బ్యాంకు వద్దకు తీసుకువెళ్లి, తమకు ప్రభుత్వం ద్వారా వచ్చిన నష్టపరిహారం డబ్బును వారి యొక్క వ్యక్తిగత ఖాతాలకు వదలాయింపు చేసుకున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమ సొమ్మును తమకు ఇప్పించవలసిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా ఎస్పీకి ఎండార్స్ చేయడం జరిగింది. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నెలాఖరు నాటికి వంద శాతం ఇంటి పన్ను వసూళ్ళే లక్ష్యం

**ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు వెల్లడి**

*తల్లాడ, మార్చి 10, ప్రభాతవార్త*



మార్చి నెలాఖారు నాటికి తల్లాడ మండలంలో వంద శాతం ఇంటి పన్నుల వసూళ్ళు లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు వెల్లడించారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ మండలంలో 27 గ్రామపంచాయితీలు ఉండగా ఇప్పటివరకు 67 శాతం ఇంటి పన్నులు వసూలు చేయడం జరిగిందని, ఒక్క అన్నారుగూడెం గ్రామం మాత్రమే 50 శాతం లోపు ఉందని, కొన్ని పంచాయితీల్లో వంద శాతం వసూలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. దాదాపు పెండింగ్‌లో ఉన్న గ్రామాల్లో సెక్రటరీలందరితో కలిసి ఈ నెల 20 తరువాత స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. పంచాయితీ కార్యదర్శులు ఉదయాన్నే గ్రామాలకు వెళ్ళి ఇంటి పన్నుల వసూళ్ళపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. మండలంలో ఇప్పటివరకు తాగునీటి సమస్య తన దృష్టికి రాలేదని, తల్లాడ పంచాయితీ శివారు నారాయణపురంలో ఓ ట్యాంక్ శిథిలావస్థకు చేరినట్లు సోమవారం ఫిర్యాదు అందిందని గుర్తు చేశారు. మండలంలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటామని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

*ఖమ్మం, మార్చి 10, ప్రభాత వార్త*



:త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో గల ఈవిఎం గోడౌన్ ను సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల వారీగా ఉన్న బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ లు భద్రపరిచిన గదులను, మొదటి అంతస్తులో భద్రపరిచిన వి.వి. ప్యాట్ గది సీల్ ను రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారుల సమక్షంలో గదులకు ఉన్న సీల్ ను చూసి ఓపెన్ చేసి పరిశీలించారు. అనంతరం అందరి సమక్షంలో తిరిగి సీల్ వేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గత ఎన్నికల్లో వాడిన స్టాట్యూటరీ సామాగ్రి కాకుండా ఇతర సామాగ్రిని అవసరం మేరకు వాడుకోవాలని, పనికిరాని వానిని స్క్రాప్ గా తొలగించాలని అన్నారు. భద్రతా సిబ్బందికి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. వెపన్ బ్యారక్ ఇంకనూ కావాల్సిన సౌకర్యాలు కల్పన చేయాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధులు ఎన్. తిరుమల రావు, పి. శ్రీనివాస్, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి లింగనబోయిన సతీష్ బాబు, టి.డి.పి. పార్టీ ప్రతినిధి కె.వి. స్వామి కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బి.ఎస్. పి. పార్టీ ప్రతినిధి సిహెచ్. నాగేశ్వరరావు,అధికారులు, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పిన మిలియన్ మార్చ్ కార్యక్రమం



*పాల్వంచ టౌన్, మార్చి 10 - ప్రభాతవార్త:*

తెలంగాణ ఉద్యమంలో మార్చి 10-2013 తెలంగాణ ఉద్యమాన్ని ఒక మలుపు తిప్పిన మిలియన్ మార్చ్ కార్యక్రమానికి ఆనాటి పొలిటికల్ జేఏసీ అధ్యక్షులు, ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో సకల జనులు పాల్గొని ట్యాంకు బండి ముళ్లకంచెలను బద్దలు కొట్టి తెలంగాణ జెండాను ఎగరవేసి ఉద్యమ స్ఫూర్తిని రగిలించారని ఉద్యమకారులు గుర్తు చేసుకున్నారు. ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వానికి ఆనాటి తెలంగాణ ఉద్యమ నాయకులకు మిలియన్ మార్చ్ ఉద్యమ స్ఫూర్తి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఇలాంటి మిలియన్ మార్చ్ లో లక్షలాది మంది పాల్గొని తెలంగాణ 2014 జూన్ 2వ తేదీన సాధించుకున్నాము. మండలాల్లో ఉన్న జేఏసీ నాయకులను ఉద్యమకారులను కలుపుకుని మిలియన్ మార్చ్ స్ఫూర్తి ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. అందరూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ఉద్యమకారుల ఆకాంక్షను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు 250 గజాల ఇంటి స్థలం,కట్టుబడికి ఐదు లక్షల రూపాయలు, ఉద్యమకారులకు పెన్షన్ ప్రకటించినవి కాకుండా రాష్ట్ర సాధక ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు,ఉచిత ప్రయాణ కార్డులు,ఉద్యమకారుల సంక్షేమ బోర్డును పది వేల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయాలని, కోరుతున్నాము. మిలియన్ మార్చ్ స్ఫూర్తిని కొనసాగించాలని కోరుతూ మిలియన్ మార్చ్ ఉద్యమ స్ఫూర్తి తెలంగాణ ఉద్యమ అభినందనలు తెలిపారు . పాల్వంచ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో బరగడి దేవదానం,నబీ సాహెబ్,వగడాల కరుణాకర్ రెడ్డి,మంజూరు, శనగ రామచందర్ రావు,వన్నాపురం శ్రీనివాసరావు,బుడగం నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

## అనాథ శరణాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జడ్జి

*కొత్తగూడెం లీగల్, మార్చి 10 - ప్రభాతవార్త:*



చమన్ బస్తి కొత్తగూడెంలో ఉన్న శ్రీ జ్యోతి అనాథ వృద్ధాశ్రమాన్ని, రైటర్ బస్తిలో ఉన్న సత్య సాయి అనాథాశ్రమాన్ని సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సందర్శించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి వృద్ధులకు మరియు మానసిక వికలాంగులకు అందిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆశ్రమ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. వివిధ కారణాల వలన సంరక్షణ కష్టంగ ఉండడం వలన వచ్చిన వృద్ధులకు ఆహారం తదితర అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. శరణాలయం ఆవరణ, కిచెన్ రూమ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. శరణాలయంను సజావుగా నిర్వహించాలని అన్నారు. జ్యోతి అనాథ వృద్ధాశ్రమంలో రిజిస్టర్స్ సరిగా లేకపోవడం వలన న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, న్యాయవాది మెండు రాజమల్లు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఎల్.ఆర్.ఎస్. అవగాహన సెమినార్

**జిల్లా రిజిస్ట్రార్ రవీందర్ రావు**

*ఖమ్మం, మార్చి 10, ప్రభాత వార్త :*

ఖమ్మం జిల్లాలో ఎల్.ఆర్.ఎస్. పై ఏర్పాటు చేసిన అవగాహన సెమినార్ విజయవంతంగా ముగిసిందని జిల్లా రిజిస్ట్రార్ ఎం. రవీందర్ రావు తెలిపారు. సోమవారం ఖమ్మం జెడ్పి సమావేశ మందిరంలో ఎల్.ఆర్.ఎస్. పై అవగాహన సెమినార్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రిజిస్ట్రార్ మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎల్.ఆర్.ఎస్. పై అవగాహన సెమినార్ విజయవంతంగా నిర్వహించామని, ఈ సెమినార్ లో నిర్మాణ సంస్థల ప్రతినిధులు, స్థలాల యజమానులు, డాక్యుమెంట్ రైటర్స్, రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు, రిజిస్ట్రేషన్ శాఖ సిబ్బంది, పాత్రికేయులు, వెంచర్ ఓనర్స్, పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వం చేపట్టిన ఎల్.ఆర్.ఎస్. పై అవగాహన పొందారని తెలిపారు. ఎల్ఆర్ఎస్ పై సభ్యులు అడిగిన వివిధ సందేహాలను పూర్తిస్థాయిలో నివృత్తి చేశామని, ఎల్ఆర్ఎస్ మాడ్యూల్ ను, రిజిస్ట్రేషన్ ప్రక్రియ సూచనలు, మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో వివరించడం జరిగిందని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. కు సంబంధించి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసినట్లు జిల్లా రిజిస్ట్రార్ అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ టి. సంపత్ కుమార్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఎస్. రమా కిషోర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



